Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్దతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue): 168 పేజీలు (Pages): 8 వెల: రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

ఆదివారం, 8 - 2 - 2026

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com NI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం : 2015

## మలేసియాలో త్వరలో కొత్త కాన్సులేట్..

## ప్రవాస భారతీయుల సమావేశంలో మోదీ



**కౌలాలంపూర్:** మలేసియాలో త్వరలో కొత్త కాన్సులేట్ ఏర్పాటు చేయనున్నట్టు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. రెండ్రోజుల మలేసియా పర్యటన నిమత్తం శనివారంనాడు కౌలా లంపూర్ చేరుకున్న ఆయనకు మలేసియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం సాదర స్వాగతం పలికారు. భారతీయ సంప్రదాయ నృత్యాలతో ప్రవాస భారతీయులు ఆహ్వానం పలికారు. అనంతరం కౌలాలంపూర్‌లోని భారత సంతతి ప్రజలతో ఆత్మీయ సమ్మేళనంలో మోదీ పాల్గొన్నారు. భారత్ పదేళ్లలో వేగంగా సాధిస్తున్న ప్రగతిని ఈ సందర్భంగా మోదీ వివరిస్తూ, పదేళ్ల క్రితం 11వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారతదేశం ప్రస్తుతం మూడో స్థానానికి చేరిందన్నారు. ఇండి యాలో చదువుకునే విద్యార్థులకు త్వరలోనే తిరువళ్లువర్ స్కాలర్‌షి ప్‌లు ఇస్తామని చెప్పారు. యూకే, యూఏఈ, అస్ట్రేలియా, న్యూజి లాండ్, ఒమన్, ఈయూ, అమెరికాతో భారత్ వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకుందని, విశ్వాసం భారతదేశపు బలమైన కరెన్సీగా మారిందని పేర్కొన్నారు.

**అభివృద్ధికి విశ్వసనీయ భాగస్వామిగా..**

ఇండియాను ఒక పెద్ద మార్కెట్‌గానే గతంలో చూసేవారని, ఇప్పుడు పెట్టుబడులు, వాణిజ్యానికి హబ్‌గా మారిందని మోదీ తెలిపారు. అభివృద్ధికి విశ్వసనీయమైన భాగస్వామిగా భారత్ నిలుస్తోందన్నారు. యూకే, యూఏఓ, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఒమన్, ఈయూ, యూఎస్ఏ సహా అనేక దేశాలు ఇండియాతో వాణిజ్య ఒప్పందాలు చేసుకుంటున్నాయని చెప్పారు. మలేసియాను ప్రపంచంలోనే అతిపెద్ద భారతీయ ప్రవాస జనాభాను కలిగిన రెండో దేశంగా మోదీ పేర్కొన్నారు. భారత్-మలేసియా ప్రజల హృదయాలను కలుపుతూ, రెండు దేశాల మధ్య వారధిగా ప్రవాస భారతీయులు నిలుస్తున్నారని ప్రశంసించారు. ఆహారపు అలవాట్లు, భాషా పరంగా ఎన్నో ఇరుదేశాల ప్రజల మధ్య ఎన్నో సామీప్యాలు ఉన్నాయని అన్నారు. భారతీయ సంగీతం, చలన చిత్రాలకు మలేసియాలో ఎంతో ఆదరణ ఉన్నట్టు విన్నానని, ప్రధాని అన్వర్ ఇబ్రహీం కూడా బాగా పాడతారనే విషయం ఇక్కడి వారందిరికీ తెలిసిందేనని అన్నారు. భారత్‌కు తిరిగి వచ్చిన చాలామందికి ఈ విషయం తెలియదని, తాను గత పర్యటనలో ఆశ్చర్యానికి గురయ్యానని చెప్పారు. ఇండియాలోని పాపులర్ హిందీ గీతాలను అన్వర్ ఇబ్రహీం ఆలపిస్తున్న వీడియోలు వైరల్ అయ్యాయని, లెజెండ్రీ ఎంజీఆర్ తమిళ పాటలను ఆయన బాగా ఇష్టపడతారని అన్నారు. దీనికి ముందు, భారత్‌కు చెందిన 800 మందికి పైగా నృత్యకారులు ప్రధానికి విమానాశ్రయం వద్ద స్వాగతం పలికారు. ఎయిర్‌పోర్ట్ నుంచి మోదీ, అన్వర్ ఇబ్రహీం కలిసి ఒకే కారులో ప్రయాణించారు. భారత సంతతి ఆత్మీయ సమ్మేళనం వద్ద 'భారత్ మాతా కీ జై', 'మోదీ, మోదీ' అనే నినాదాలతో ఆయనకు సాదర స్వాగతం లభించింది.

## సమాజానికి ఉపయోగపడేలా విద్యార్థులు ఎదగాలి : వెంకయ్యనాయుడు



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** పెందుర్తిలోని బాలాజీ హై ఫీల్డ్స్ స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..విద్యాసంస్థల్లో పిల్లలకు విద్యతో పాటు సంస్కారాన్ని కూడా నేర్పించాలని అన్నారు. పిల్లలను సంస్కారవంతులుగా తీర్చి దిద్దే బాధ్యత విద్యాలయాలపై ఉందన్నారు. చదువు అంటే కేవలం ఉద్యోగం సంపాదించడమే కాదని, సమాజానికి ఉపయోగపడే మంచి వ్యక్తులుగా విద్యార్థులు ఎదగాలని సూచించారు. అభివృద్ధి అంటే భవనాలు కట్టడం మాత్రమే కాదని, ప్రకృతిని కాపాడుకునే బాధ్యత కూడా అందరిపై ఉందన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం.. భారతదేశమని అన్నారు వెంకయ్యనాయుడు. ఈ మధ్యకాలంలో కొంతమంది నాయకులు విర్రవీగుతూ బూతులు తిడుతున్నారని విమర్శించారు. అలాంటి వారికి ప్రజలు పోలింగ్ బూత్‌లోనే తగిన సమాధానం చెప్పాలన్నారు. రాజకీయ నాయకులకు బూతులు మాట్లాడటం ఒక ఫ్యాషన్‌లా మారిపోయిందని మండిపడ్డారు. ఎంత ఎక్కువ బూతులు మాట్లాడితే అంత పబ్లిసిటీ వస్తుందని కొందరు భావిస్తున్నారని విమర్శించారు. రాజకీయ నాయకులు అందరికీ ఆదర్శంగా ఉండాలని మాజీ ఉపరాష్ట్రపతి సూచించారు. ఈ కార్యక్రమంలో పెందుర్తి శాసనసభ్యులు కంచికల రమేశ్ బాబు, విశాఖపట్నం మేయర్ పీల శ్రీనివాస్‌లతో పాల్గొన్నారు. ఇందులో భాగంగా స్కూల్ పిల్లలతో కొంతసేపు సరదాగా మాట్లాడిన మాజీ ఉపరాష్ట్రపతి.. ఆ తర్వాత స్కూల్ ఆవరణలో మొక్కలు నాటారు.

## భారత రైతులకు పూర్తి రక్షణ.. ట్రేడ్ డీల్‌పై కేంద్ర మంత్రి పీయూష్ గోయల్




**ఇంటర్నెట్ డెస్క్:** అమెరికాతో ఇటీవల కుదిరిన మధ్యంతర వాణిజ్య ఒప్పందంపై కేంద్ర వాణిజ్య శాఖా మంత్రి పీయూశ్ గోయల్ స్పందించారు. ఈ ట్రేడ్ డీల్‌లో భారత రైతులకు, ఎమ్ఎస్ఎమ్ఈ పరిశ్రమలకు పూర్తి రక్షణలు కల్పించామని చెప్పారు. అదే సమయంలో భారత వ్యవసాయ ఉత్పత్తులను అమెరికాకు ఎగుమతి చేసేందుకూ అవకాశం దక్కిందని అన్నారు. ఎర్రజొన్నలు, వైన్స్, స్పిరిట్స్ వంటి కొన్ని ఎంపిక చేసిన అమెరికా ఉత్పత్తులను మాత్రమే భారత్‌లోకి అనుమతించినట్టు తెలిపారు. పూర్తిస్థాయి ఒప్పందంపై మార్చ్‌లో భారత్, అమెరికా సంతకాలు చేస్తాయని తెలిపారు. ఆ తరువాత 30 ట్రిలియన్ డాలర్ల అమెరికా మార్కెట్‌లోకి భారత ఎగుమతిదారులకు అవకాశం లభిస్తుందని వివరించారు. ఇతర దేశాలతో పోలిస్తే భారత్‌పై సుంకాలు తక్కువని తెలిపారు. ఇరు దేశాల మధ్య కుదిరిన ఉమ్మడి కార్యాచరణ ప్రకారం, భారత్‌పై ప్రతీకార సుంకం 18 శాతానికి తగ్గిందని చెప్పారు. అదనంగా విధించిన 25 శాతం సుంకాన్ని కూడా అమెరికా ఉపసంహరించుకుందని చెప్పారు. 'మన ఉత్పత్తులపై సుంకం 18 శాతం. ఇది పొరుగు దేశాలతో పోలిస్తే మెరుగు' అని తాజాగా నిర్వహించిన పత్రికా సమావేశంలో కేంద్ర మంత్రి తెలిపారు. చైనా వస్తువులపై 35 శాతం, వియత్నాం, బంగ్లాదేశ్ వస్తువులపై 20 శాతం, ఇండో నేషియా వస్తువులపై 19 శాతం చొప్పున అమెరికా సుంకాలు విధిస్తోందని అన్నారు. భారత ఎగుమతిదారులు అనేక వస్తువులను ఎలాంటి సుంకాల బెడద లేకుండా అమెరికాకు ఎగుమతి చేయొచ్చని చెప్పారు. పలు వ్యవసాయ ఉత్పత్తులపై కూడా ఎలాంటి సుంకాలు ఉండని చెప్పారు. మసాలా దినుసులు, టీ, కాఫీ, కొబ్బరి నూనె, జీడిపప్పు, పలు రకాల పండ్లు, కూరగాయాలను సుంకాల బెడద లేకుండా అమెరికాకు ఎగుమతి చేసుకోవచ్చని మంత్రి వివరించారు. భారత వ్యవసాయ రంగానికి రక్షణ కల్పించామని కూడా మంత్రి వివరించారు. విదేశీ ఉత్పత్తులకు భారత వ్యవసాయ రంగం తలుపులను పూర్తిగా తెరవలేదని భరోసా ఇచ్చారు. భారత దేశం స్వయం సమృద్ధి సాధించిన వ్యవసాయ ఉత్పత్తులను ట్రేడ్ డీల్ పరిధిలోకి తేలేదని వివరించారు. మాంసం, పౌల్ట్రీ, డెయిరీ, సోయాబీన్, మొక్కజొన్న, వరి, గోధుమలు, చక్కెర, జొన్నలు, రాగులు వంటి చిరుధాన్యాలు వంటివి అమెరికా నుంచి తక్కువ టారిఫ్‌లకు భారత్‌లోకి అనుమతించబోమని చెప్పారు. గ్రీన్ టీ, కాబూలీ శనగలు, పల్లీలు, మాల్ట్, మాల్ట్ ఆధారిత ఉత్పత్తులకు కూడా ఈ ట్రేడ్ డీల్‌లో ఎలాంటి మినహాయింపులు ఇవ్వలేదని వివరించారు. 'భారత రైతుల ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఉండే కొందరు ఈ ట్రేడ్ డీల్‌ను చూసి ఆశ్చర్యపోతున్నారు' అని వాణిజ్య శాఖా మంత్రి పీయూష్ గోయల్ కామెంట్ చేశారు.

## అమరావతిలో క్వాంటమ్ వ్యాలీకి శంకుస్థాపన









**అమరావతి, (రాజధాని వార్తలు):** ఏపీ రాజధాని అమరావతి.. ప్రపంచస్థాయి క్వాంటమ్ టెక్నాలజీ కేంద్రంగా రూపుదిద్దుకునే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చరిత్రాత్మక ముందడుగు వేశారు. శనివారం తుళ్లూరు మండలం ఉద్ధండరాయుని పాలెంలో 'అమరావతి క్వాంటమ్ వ్యాలీ' భవన నిర్మాణానికి పునాదిరాయి పడింది. కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి జితేంద్ర సింగ్‌తో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రపంచ క్వాంటమ్ టెక్నాలజీ రంగంలో ఏపీని అగ్రగామిగా నిలపాలనే లక్ష్యంతో రూపొందించిన ఈ 'అమరావతి క్వాంటమ్ వ్యాలీ' ప్రాజెక్ట్ రాష్ట్రానికి, దేశానికి మైలురాయిగా నిలవనుంది. భారతదేశంలోనే మొదటి 133 క్యూబిట్ క్వాంటమ్ కంప్యూటర్‌కు అమరావతి వేదిక కానుంది. క్వాంటమ్ కంప్యూటింగ్, క్వాంటమ్ కమ్యూనికేషన్స్, క్వాంటమ్ సెన్సార్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, డిఫెన్స్, హెల్త్‌కేర్, ఫైనాన్స్ వంటి కీలక రంగాల్లో పరిశోధనలు, ఆవిష్కరణలు, ఉత్పత్తులు, నైపుణ్యాభివృద్ధికి ఇక్కడ విస్తృత అవకాశాలు ఉంటాయి. ప్రపంచంలోనే అత్యాధునిక క్వాంటమ్ హబ్‌ల సరసన అమరావతిని నిలబెట్టాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి ఈ ప్రాజెక్టును రూపొందించారు. ఈ వ్యాలీ ఏర్పాటుతో ప్రపంచ స్థాయి పరిశోధన కేంద్రాలు, గ్లోబల్ టెక్ సంస్థల పెట్టుబడులు, స్టార్టప్ ఎకోసిస్టమ్ విస్తరణ, లక్షలాది మంది యువతకు అధునాతన నైపుణ్య శిక్షణ అందుబాటులోకి వస్తాయి. ఆగస్టు నాటికి భవన నిర్మాణం పూర్తి చేసి, డిసెంబర్‌లోపు క్వాంటమ్ కంప్యూటర్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. క్వాంటమ్ టెక్నాలజీ ద్వారా సామాన్యుడి జీవితంలో గణనీయమైన మార్పులు వస్తాయని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది. దీంతో ఫార్మా రంగంలో పరిశోధనలు వేగవంతం కానున్నాయి. వ్యవసాయంలో వాతావరణ అంచనాలు, నీటి వినియోగం, దిగుబడి అంచనాలు కచ్చితంగా ఉండటం, బ్యాంకింగ్ డిజిటల్ లావాదేవీల భద్రత పెరగడం వంటి అనేక ప్రయోజనాలు లభించనున్నాయి. అమరావతి క్వాంటమ్ వ్యాలీ ప్రపంచంలోని బోస్టన్, సింగపూర్, షాంఘై వంటి క్వాంటమ్ కేంద్రాలతో సమానంగా నిలవనుంది. భవిష్యత్తులో అమరావతి.. క్వాంటమ్ కంప్యూటర్ల తయారీకి ప్రపంచ కేంద్రంగా మారనుందని ప్రభుత్వ వర్గాలు ధీమా వ్యక్తం చేశాయి. ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ వంటి ప్రముఖ సంస్థల భాగస్వామ్యంతో క్వాంటమ్ కంప్యూటర్ సెంటర్‌ను ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేయనుంది.

క్వాంటమ్ వ్యాలీ ప్రారంభోత్సవ కార్యక్ర మంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సహా ఏపీ మంత్రులు నారా లోకేశ్, నారాయణ, కందుల దుర్గేశ్, తాడికొండ ఎమ్మెల్యే శ్రవణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి, ప్రపంచ దిగ్గజ ఐటీ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఈ నెల 8వ తేదీ నుంచి 18 వరకు

## శ్రీశైలంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు

### - సీఎం చంద్రబాబుకు ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి, ఆలయ చైర్మన్, బోర్డు సభ్యుల ఆహ్వానం



**అమరావతి, (రాజధాని వార్తలు):** మహా శివరాత్రి సందర్భంగా ఈనెల 8వ తేదీ నుంచి 18 వరకు శ్రీశైలంలో బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రి చంద్రబాబును ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, ఆలయ బోర్డు ఛైర్మన్ రమేష్ నాయుడు, ధర్మకర్తల మండలి సభ్యులు, అధికారులు క్యాంప్ కార్యాలయంలో కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా స్వామివారి చిత్రపటం, ప్రసాదాలను సీఎం చంద్రబాబుకు అందజేశారు. ఆలయ పండితులు వేద మంత్రోచ్ఛారణలతో ఆశీర్వచనం ఇచ్చారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను ఎమ్మెల్యే, ఆలయ బోర్డు సభ్యులు సీఎంకు వివరించారు. భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలు, భద్రత, రవాణా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను సీఎం ఆదేశించారు. అదే విధంగా మహానందిలో జరిగే మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు కూడా సీఎం చంద్రబాబును ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి ఆహ్వానించారు.

## కల్తీ నెయ్యి కేసులో క్లీన్ చిట్ ఎవరిచ్చారు..

## జగన్‌కు కేంద్ర మంత్రి సూటి ప్రశ్న

**తిరుపతి, (రాజధాని వార్తలు):** టీటీడీ కల్తీ నెయ్యి కేసులో బీజేపీ సరిగ్గా స్పందించటం లేదని చెప్పటం సరికాదని కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వైసీపీ నేతల్లా తాము అమ్మనా బూతులు తిట్టాలా అని ప్రశ్నించారు. కల్తీ నెయ్యి విషయంలో పెద్దఎత్తున అవకతవకలు జరిగాయని ఆయన ఆరోపించారు. భోలేబాబాకు అసలు పాల ఉత్పత్తి లేదని, పాలు సేకరించలేదని, డెయిరీ లేదని.. కానీ సింథటిక్ నెయ్యి చేశారని విమర్శించారు. జగన్ క్లీన్‌చిట్ ఇచ్చినట్టు చెప్తున్నారని.. కానీ ఎవరిచ్చారో చూపించాలని కేంద్ర మంత్రి సవాల్ విసిరారు. టీటీడీలో టెండర్ల నిబంధనలలో పెద్దఎత్తున మార్పులు చేశారని శ్రీనివాస వర్మ ఆరోపించారు. ఆ నెయ్యితోనే స్వామి వారికి దీపం పెడతారని, హారతి ఇస్తారని.. అలాంటి నెయ్యిని కల్తీ చేశారని ఆయన అన్నారు.

2022లోనే రిపోర్ట్ ఇస్తే ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. అర్హత లేనివారికి ఎలా నెయ్యి కాంట్రాక్టు ఇస్తారని నిలదీశారు. ఒక లీటరు పాలు కూడా సేకరించని వారికి నిబంధనలను మార్చేసి ఎలా కాంట్రాక్ట్ ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జంతువుల కొవ్వు కలిసిందని ఎన్డీడీబీ రిపోర్ట్ ద్వారా బయట పడిందన్నారు. సిట్ తుది నివేదికలో ఆ రిపోర్టును ట్యాంపరింగ్ చేసి ఉంటే అలాచేసిన వారికి శిక్ష తప్పదని మంత్రి శ్రీనివాస వర్మ హెచ్చరించారు.

# అమరావతి క్వాంటం వ్యాలీ హ్యాకథాన్ 2025లో విజేతలుగా నిలిచిన బృందాలకు సర్టిఫికెట్లతో సహా నగదు బహుమతులు










**అమరావతి, (రాజధాని వార్తలు):** అమరావతి క్వాంటం వ్యాలీ భవనాల శంకుస్థాపనలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్రమంత్రులు జితేంద్ర సింగ్, పెమ్మసాని చంద్ర శేఖర్, మంత్రులు నారా లోకేష్, కందుల దుర్గేష్ నారాయణ, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, ప్రొఫెసర్లు కామకోటి సత్యానారాయణ మధుమూర్తి ఐటీ సెక్రటరీ కాటంనేని భాస్కర్ ఎల్ అండ్ టీ ప్రతినిధి సతీష్, టీసీఎస్ ప్రతినిధి హారిక్ విన్ ఐబీఎమ్ ప్రతినిధి అమిత్ సింఘీ అనంతరం ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ క్వాంటం సైన్స్ అండ్ టెక్నాలజీ, నేషనల్ క్వాంటం మిషన్ లక్ష్యాలకు అనుగుణంగా అమరావతి క్వాంటం వ్యాలీ హ్యాకథాన్ 2025లో విజేతలుగా నిలిచిన బృందాలకు సర్టిఫికెట్లతో సహా నగదు బహుమతుల చెక్కులను అందించారు.

# ప్రపంచ స్థాయి టెక్నాలజీ హబ్‌గా అమరావతి

## - క్వాంటం వ్యాలీ ఏర్పాటుతో యువతకు ఉజ్వల భవిష్యత్తు - భూమి పూజతో ఐటీ రంగంలో సరికొత్త విప్లవానికి బీజం - సీఎం చంద్రబాబు కృషి ప్రశంసనీయం : రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

**అమరావతి, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్ గమనాన్ని మార్చే ఒక మహా అద్భుతానికి అమరావతి వేదికగా నిలిచిందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటుకు శనివారం సీఎం చంద్రబాబు చేతుల మీదగా జరిగిన భూమి పూజ రాష్ట్ర భవిష్యత్తును మలుపు తిప్పబోతుందని వెల్లడించారు. దేశంలోనే తొలి క్వాంటం వ్యాలీ అమరావతిలో ఏర్పాటుకావడం రాష్ట్రానికే గర్వ కారణమని వ్యాఖ్యానించారు. క్వాంటం టెక్నాలజీతో యువతకు హైస్కిల్ ఉద్యోగాలు రావడమే కాకుండా... సరికొత్త ఆవిష్కరణలకు అమరావతి కేంద్రంగా ఉండబోతుందని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో అమరావతి గొప్ప పరిపాలనా రాజధానిగానే కాకుండా ప్రపంచ స్థాయి టెక్నాలజీ హబ్‌గా రూపుదిద్దుకోవడం ఖాయమని పేర్కొన్నారు. కమ్యూనికేషన్స్, క్వాంటం సెన్సార్స్, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, డిఫెన్స్, హెల్త్ కేర్, ఫైనాన్స్ తదితర రంగాల్లో పరిశోధనలు, ఆవిష్కరణలకు కేంద్రంగా అమరావతి క్వాంటం వ్యాలీ ఉండబోతుందన్నారు.

**నాడు హైటెక్ సిటీ.. నేడు క్వాంటం వ్యాలీ**

దేశంలో ఇప్పటికే 25 క్యూబిట్ల సామర్థ్యంతో కేవలం రెండు క్వాంటం కంప్యూటర్లు మాత్రమే ఉన్నాయని మంత్రి శ్రీ సత్యకుమార్ చెప్పారు. అమరావతిలో ఏకంగా133 క్యూబిట్ల సామర్థ్యంతో అత్యంత ఆధునిక క్వాంటం కంప్యూటర్ సెంటర్ ఏర్పాటుకు సీఎం చంద్రబాబు కృషి చేయడం ఆయన దార్శనికతకు నిదర్శనమని చెప్పారు. ప్రపంచంలో తొలిసారిగా 2019లో కమర్షియల్ క్వాంటం కంప్యూటర్ను ప్రఖ్యాత ఐబీఎం సంస్థ ఆవిష్కరించిన ఏడు సంవత్సరాల్లోనే అమరావతిలో దానికి సీఎం శ్రీకారం చుట్టడం గర్వించదగిన విషయమని పేర్కొన్నారు. హైదరాబాద్లో హైటెక్ సిటీ ఏర్పాటుతో ఐటీ రంగంలో సరికొత్త విప్లవాన్ని తెచ్చిన శ్రీ చంద్రబాబు కృషితో ఏర్పాటు కాబోతున్న క్వాంటం వ్యాలీ నవ్యాంధ్ర ఆర్థిక వ్యవసకు కూడా వెన్నెముకగా ఉండబోతుందని కొనియాడారు. కేంద్ర సంస్థలు, బ్యాంకుల ప్రధాన కార్యాలయాలు, ఇతర సంస్థలు ఏర్పడబోతున్న అమరావతిలో క్వాంటం వ్యాలీ రాక సరికొత్త ఒరవడి సృష్టించబోతుశీదన్నారు చెప్పారు. గత వైకాపా పాలనలో అమరావతి అభివృద్ధి ఘోరంగా దెబ్బతినిందని చెప్పారు. కూటమి ప్రభుత్వ హయాంలో అమరావతి లో శరవేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు.

# అమరావతి క్వాంటం వ్యాలీ భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన అనంతరం ప్రసగించిన కేంద్రమంత్రి జితేంద్రసింగ్

**అమరావతి, (రాజధాని వార్తలు):** సాధారణంగా మనం అంతా ఇవాళ జీవిస్తూ రేపటి గురించి ఆలోచన చేస్తాం. కానీ సీఎం చంద్రబాబు రేపటి రోజులో జీవించి ఆ మర్నాటి రోజు గురించి ఆలోచన చేస్తారు. విశాఖను డీప్ సీ రీసెర్చ్ కేంద్రంగా మార్చేలా ప్రధాని మోదీ ఎర్రకోట నుంచి ప్రకటించారు. వేగంగా ఆ కార్యాచరణ జరుగుతోంది. భారత్‌ను సాంకేతిక పరంగా అత్యున్నతంగా మార్చడానికి నేషనల్ క్వాంటం మిషన్ సహా వేర్వేరు మిషన్లను ఆవిష్కరించుకున్నాం. దానిలో భాగంగానే అమరావతి దేశంలోనే తొలి క్వాంటం వ్యాలీగా ఆవిష్కృతం అవుతోంది. కేవలం క్వాంటం కంప్యూటర్లు మాత్రమే కాదు, క్వాంటం నిపుణులకు కూడా ఇది కేంద్రంగా మారుతుంది. రూ.6 వేల కోట్లను నేషనల్ క్వాంటం మిషన్ కోసం కేటాయింపులు కూడా చేశాం. రక్షణ, ఆరోగ్యం, ఆర్థికం ఇలా వేర్వేరు రంగాల్లో వేగవంతమైన పరిశోధనలు, ఆవిష్కరణలకు ఇది కేంద్రంగా మారుతుంది. ప్రపంచ వ్యాప్తంగా సేవలు అందించేందుకు మనకు క్వాంటం నిపుణులు అవసరం అవుతారు. పెద్ద ఎత్తున పరిశోధనలు, ఆవిష్కరణలు జరగాల్సి ఉంది. క్వాంటంలో ఇప్పటికే బీటెక్ కోర్సును అందిస్తున్నాం, త్వరలోనే ఎంటెక్ కోర్సును అందించేందుకు కార్యాచరణ చేపడతాం. క్యూబిట్ నుంచి క్రయోజెనిక్స్ సహా వేర్వేరు అధునాతన సాంకేతిక అంశాలపై అమరావతి క్వాంటం వ్యాలీ కేంద్రంగా మారుతుందని ఆశిస్తున్నాను. పవిత్రమైన అమరావతి రాజధాని నుంచి భారత్ క్వాంటం ప్రయాణాన్ని ప్రారంభించింది. వికసిత్ భారత్‌లో ఇది కీలకమైన ముందడుగు అవుతుందని ఆకాంక్షిస్తున్నాను.

# జర్నలిస్టు సంక్షేమ పథకాలను తక్షణమే పునరుద్ధరించండి

## - ఏ.పీ.ఎం.పి.ఏ. రాష్ట్ర అధ్యక్షులు వీర్ల రామ్ యాదవ్ డిమాండ్



**నూజివీడు, (రాజధాని వార్తలు):** జర్నలిస్టు సంక్షేమ పథకాలను తక్షణమే పునరుద్ధరించవలసిందిగా ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు అధ్యక్షులు వీర్ల రామ్ యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం ఉదయం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో ఆపరేషన్ అనంతరం వైద్య చికిత్స పొందుతున్న జర్నలిస్టు సుబ్బారావుని ఏపీఎంపీఏ నాయకులు మరియు స్థానిక పాత్రికేయులు పరామర్శించి ఆర్థిక సహకారం అందచేసి,అండగా ఉంటామని వారికి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా రామ్ మాట్లాడుతూ సుదీర్ఘకాలం తర్వాత పాత్రికేయులకు నూతన అక్రెడిటేషన్ మంజురు ప్రక్రియ రాష్ట్రంలో దాదాపు 70 శాతం పూర్తి అయిందనీ, మిగతా అర్హులైన జర్నలిస్టులకు ఈ నెల చివరీ లోపల అక్రెడిటేషన్ పూర్తిస్థాయిలో అందించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గతంలో లాగా కాక ఈసారి జర్నలిస్టులకు బస్ పాస్ సౌకర్యం 2027 వరకు ఒకేసారి మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అక్రిడిటీషన్ మంజురు ప్రక్రియ పూర్తి అవుతున్న నేపథ్యంలో జర్నలిస్టుల సంక్షేమ పథకాలను తక్షణమే పునర్ధించాలని ఆయన కోరారు. జర్నలిస్ట్ హెల్త్ కార్డ్ పరిమితి 25 లక్షలకు పెంచాలని, అదేవిధంగా జర్నలిస్టుల బీమా సౌకర్యం 10 లక్షలు నుంచి 25 లక్షలకు పెంచి ఆ స్కీములు పునరుద్ధరించాలని ఆయన కోరారు. జర్నలిస్ట్ ఇళ్ళ స్థలాలు, ఇళ్ళ నిర్మాణాల విషయంలో గతంలో హామీ ఇచ్చిన హౌసింగ్, సమాచార మంత్రి పార్థసారధి ఆ హామీ నిలబెట్టుకునే విధంగా జర్నలిస్ట్‌లకు సులభతరంగా ఇళ్ళ స్థలాలు మంజూరు అయ్యే విధంగా జీ.ఓ.విడుదల చేయాలని ఏ.పి.ఎం.పి. ఏ. నాయకులు కోరారు. కర్ణాటక, తమిళనాడు, కేరళ, న్యూఢిల్లీ, తెలంగాణలలో అమలులో ఉన్న విధంగా ఆంధ్రప్రదేశ్‌లో కూడా 20సం.ల అనుభవం కలిగిన జర్నలిస్టులకు నెలకు 15,000 ఇచ్చే విధంగా "పెన్షన్ స్కీమ్" అమలు చేయాలని శ్రీరామ్ కోరారు. గతంలో ఉన్నట్లు "జర్నలిస్టుల సంక్షేమ నిధి"కి 100 కోట్ల బడ్జెట్ కేటాయించాలని, తద్వారా అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న పాత్రికేయ మిత్రులకు తగు ఆర్థిక భరోసా కల్పించాలని ఆయన కోరారు. సుదీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న జర్నలిస్టు సంక్షేమ పథకాలు పునరుద్ధరణ జరగపోతే సహనం కోల్పోతున్న పాత్రికేయ వ్యవస్థకు భరోసా కల్పించేందుకు ఏపీఎంపీఏ, అన్ని జర్నలిస్ట్ సంఘాల నాయకులతో కలిసి ఉద్యమ బాట పట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు. జర్నలిస్టు సుబ్బారావు త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష వ్యక్తం చేస్తూ భరోసా కల్పించిన వారిలో ఏ.పీ.ఎం.పీ. రాష్ట్ర కార్యదర్శి పసుపులేటి చైతన్య ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు బొడ్డు విజయబాబు, జిల్లా నాయకులు "వార్తా" శ్రీనివాస్, మాపర్తి జీవన్‌తో పాటు నూజివీడు సీనియర్ జర్నలిస్టులు రవీంద్రారెడ్డి రతిష్ తదితరులు పాల్గొన్నారు.


# లడ్డు రాజకీయాలకు స్వస్తి పలకండి : పౌర సంస్థల విజ్ఞప్తి



**విజయవాడ, (రాజధాని వార్తలు):** అప్పుల ఊబిలో ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో విద్యా, వైద్య రంగాల బలోపేతానికి అభివృద్ధి దిశగా పయనించేందుకు లడ్డూ రాజకీయాలకు స్వస్తి పలికి మెరుగైన పాలన అందించాలని పౌర సంస్థలు విజ్ఞప్తి చేశాయి. ఈనెల 7వ తేదీన విజయవాడలోని దాసరి భవన్‌లో పౌరసంస్థల ఆధ్వర్యంలో రాష్ట్ర రాజకీయాలు – చట్టబద్ధ పాలన అనే అంశంపై జరిగిన చర్చా గోష్టికి జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పూర్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ డా. పి.వి. రమేష్ ప్రసంగిస్తూ ఆంధ్రప్రదేశ్ దాదాపు 16 లక్షల కోట్ల అప్పుల ఊబిలో కూరుకుపోయిందని, ప్రతి పౌరునిపై 3 లక్షలకు పైగా రుణభారం ఉందని, అక్షరాస్యతలో 36వ స్థానంలో, తలసరి ఆదాయంలో దక్షిణాది రాష్ట్రాలలో అట్టడుగున ఉందని, గత 40 సంవత్సరాలుగా నిర్మాణంలో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులను పూర్తి చేయలేకపోతున్నామని, ఇలాంటి పరిస్థితుల్లో విద్వేష, విధ్వంస రాజకీయాలకు స్వస్తి పలకాలని కోరారు. అధికార, ప్రతిపక్ష పార్టీలు పరస్పర దూషణలు, ఘర్షణలను విడనాడి విద్య,వైద్య రంగాల్లో ముందంజలో ఉన్న కేరళ, తమిళనాడులతో పోటీ పడాలని హితవు పలికారు. మాజీ ఐఏఎస్ అధికారి, లిబరల్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపకులు విజయ్ కుమార్ జి.ఎస్.ఆర్.కె.ఆర్. ప్రసంగిస్తూ రాష్ట్రంలో పాలన రాజ్యాంగ బద్ధంగా చట్టబద్ధంగా కాకుండా రాజకీయ పాలన చేస్తూ, ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడుతూ మతోన్మాదాన్ని రెచ్చగొట్టడానికి లడ్డు రాజకీయాలను పదేపదే తెరపైకి తెస్తున్నారన్నారు. ఒకనాడు బీహార్, ఉత్తర ప్రదేశ్‌లలో ఆటవిక రాజ్యం గురించి చర్చించుకునే వాళ్ళమని, నేడు ఆంధ్రప్రదేశ్‌ను ఆ కోవలోకి ప్రభుత్వాలు చేరుస్తున్నాయని ఘాటుగా విమర్శించారు. ఒకవైపు రాజ్యాంగం సెక్యులర్ భావాలను పేర్కొంటే, మరోవైపు మతోన్మాద శక్తులు దక్షిణ భారతదేశంలో పాగా వేసేందుకు విద్వేషాలను రెచ్చగొడుతున్నాయని, దక్షిణ భారత ప్రజలు ఈ ఊబిలో పడరని తెలిపారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య ప్రసంగిస్తూ గ్రీకు తత్వవేత్త అరిస్టాటిల్ పేర్కొన్నట్లుగా పాలకులు వ్యాపారులైతే ప్రజలు బిక్ష గాళ్ళగా మారతారనే సూక్తి నేడు వాస్తవ రూపంలో ఆంధ్రప్రదేశ్‌లో దర్శనమిస్తుందన్నారు. సమస్యలు కాని వాటిని సమస్యలుగా చిత్రీకరిస్తూ, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఎలాంటి కృషి చేయకుండా డైవర్షన్ పాలిటిక్స్ నడపడం బాధాకరమన్నారు. జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రీఫామ్స్ నివేదిక ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో శాసనసభ్యులు 2024లో 79 శాతం మంది క్రిమినల్ కేసులను ఎదుర్కొంటున్నారని, శాసనసభ్యుల సగటు ఆస్తులు 2024లో 65 కోట్లకు చేరాయని వివరించారు. అధికార పార్టీ శాసన సభ్యుల కబంధ హస్తాలలో పోలీస్ వ్యవస్థ చిక్కుకుందని, ఫలితంగా బాధితులు నిందితులుగా మారి జైలు పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగం, ఆర్థిక ప్రాంతీయ అసమానతలు,సాగునీటి పారుదల ప్రాజెక్టులపై నిర్లిప్తతలాంటి సమస్యలు ఒకవైపు ఉంటే, ప్రజల దృష్టిని మళ్లించడానికి లడ్డు రాజకీయాలను ప్రోత్సహించడం భావ్యం కాదన్నారు. శాసనమండలి మాజీ సభ్యులు కె.యస్.లక్ష్మణరావు ప్రసంగిస్తూ ప్రతిపక్షాల సద్విమర్శలను అధికార పార్టీ స్వీకరించాలని, శాసనసభకు ప్రతిపక్షం హాజరై ప్రజావాణిని బలంగా వినిపించాలని కోరారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్య విలువలను అధికార, ప్రతిపక్ష పార్టీలు గౌరవించి, పాటించాలని అప్పుడే ప్రజాస్వామ్యం వికసిస్తుందని అన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై. వెంకటేశ్వరరావు ప్రసంగిస్తూ గత ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలే నేటి ప్రభుత్వం కూడా కొనసాగించడం సహేతుకం కాదన్నారు. రిటైర్డ్ ఐ.ఆర్.ఎస్.అధికారి, రిపబ్లికన్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పులేటి దేవి ప్రసాద్ ప్రసంగిస్తూ రాజ్యాంగంలో పేర్కొన్న లౌకికవాదం, ఫెడరలిజం, సామ్యవాదాలకు నేడు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. చర్చా గోష్టిలో పాల్గొన్న వక్తలందరూ సంఘీ భావంగా చేతులు పట్టుకుని లడ్డూ రాజకీయాలను నిరసిద్దామని, రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు పయనించడానికి అడుగులు వేద్దామని నినదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొలనుకొండ శివాజీ, బీపీ మండల్ సేన రాష్ట్ర అధ్యక్షులు డా॥ ఆలా వెంకటేశ్వర్లు, ఆల్ ఇండియా ప్రోగ్రెసివ్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిరెడ్డి హనుమంత రెడ్డి, దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపకులు కొరివి వినయ్ కుమార్, జన చైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. ధనుంజయ రెడ్డి, విశ్రాంత అడిషనల్ డైరెక్టర్ పరిశ్రమల శాఖ ఏవి పటేల్, కామ్రేడ్ జి.ఆర్.కె పోలవరపు సాంస్కృతిక సమితి అధ్యక్షులు గోళ్ళ నారాయణరావు, సిపిఐ కేంద్ర కార్యదర్శి వర్గ సభ్యులు అక్కినేని వనజ, ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.దుర్గ భవాని తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# రాజధాని అభివృద్ధికి కేంద్రం పూర్తి సహకారం : రామ్మోహన్ నాయుడు

**రాజమహేంద్రవరం, (రాజధాని వార్తలు):** కేంద్ర బడ్జెట్‌ను ప్రజల్లోకి తీసుకెళ్తున్నామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. శనివారం కేంద్ర బడ్జెట్ 2026– 27పై మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ బడ్జెట్ ఎన్నికల బడ్జెట్ కాదని, రాజకీయాలు పక్కనపెట్టి 140 కోట్ల మంది భారతీయుల కోసం బడ్జెట్‌ను ప్రవేశపెట్టారని కేంద్రమంత్రి స్పష్టం చేశారు. 2014కు ముందు ప్రపంచంలో అత్యంత బలహీన దేశాల్లో భారత్ ఒకటిగా ఉండేదన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ఇప్పుడు నాలుగో అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదిగిందని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా తొమ్మిదోసారి బడ్జెట్ ప్రవేశపెట్టారని తెలిపారు. 7 శాతం వృద్ధి రేటు సాధించేందుకు తయారీ రంగంపై ప్రధానంగా దృష్టి పెట్టారని అన్నారు. ఎంఎస్ఎంఈలను ప్రోత్సహించేందుకు ఏపీకి కేంద్రం సహకరిస్తుందని వెల్లడించారు. గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహిస్తున్నామని.. ప్రపంచ దేశాలు భారత్‌తో కలిసి పనిచేయడానికి ముందుకు వస్తున్నాయని కేంద్రమంత్రి వెల్లడించారు. గతంలో దేశ వ్యాప్తంగా 74 ఎయిర్ పోర్టులు మాత్రమే ఉండగా, ప్రస్తుతం 164కు పెంచామని కేంద్ర మంత్రి చెప్పారు. విమానాల తయారీకి బడ్జెట్‌లో అవకాశాలు కల్పించామని తెలిపారు. ఏపీలో తాగునీటి అవసరాల కోసం రూ.840కోట్లు కేటాయించారన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం రూ.13 వేల కోట్లు కేంద్రం కేటాయించిందని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. విశాఖ రైల్వే జోన్ కోసం రాష్ట్ర ప్రభుత్వం 52 ఎకరాల భూమి కేటాయించిందని, పనులు వేగవంతంగా జరుగుతున్నాయని కేంద్రమంత్రి చెప్పారు. 2026 బడ్జెట్‌లో ఏపీకి అనేక కేటాయింపులు జరిగాయన్నారు. ఏపీలో నూతన రైల్వే ప్రాజెక్టుల కోసం రూ.10,134 కోట్లు ప్రకటించారని,



అమరావతి కోసం రూ.1,120 కోట్లు కేటాయించారని వివరించారు. అమరా వతిలో ఇప్పుడు 24 గంటలూ పనులు జరుగుతున్నాయని కేంద్ర మంత్రి రామ్మోహన్ తెలిపారు. కేంద్ర సహకారంతోనే గత 20 నెలల్లో కూటమి ప్రభుత్వం అనేక విజయాలు సాధించిందన్నారు. ఈ విజయాలు మరో 20 సంవత్సరాలు కొనసాగాలని ఆకాంక్షించారు. 'పండ్లు కాసే సమయంలో కసాయి వాడికి అప్పగించవద్దు' అని అన్నారు. రాష్ట్రానికి బలమైన పునాదులు పడుతున్నాయని వ్యాఖ్యానించారు. గతంలో రాజధాని అంటే చెప్పుకోలేకపోయామన్నారు రామ్మోహన్ నాయుడు. పోలవరాన్ని సకాలంలో పూర్తి చేసేందుకు కేంద్రం నిధులు ఇస్తోందని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కృషితో విశాఖ స్టీల్ ప్లాంట్‌కు రూ.13 వేల కోట్లు కేంద్రం ఇచ్చిందన్నారు. ఇటీవల జనవరిలో విశాఖ స్టీల్ ప్లాంట్ తొలిసారిగా రూ.52 కోట్ల లాభాలు సాధించిందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు.

# విక్రమ సింహపురి వర్సిటీలో 'హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్‌లో ఏఐపై జాతీయ స్థాయి వర్క్‌షాప్









**నెల్లూరు, (రాజధాని వార్తలు):** మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతికతను అందిపుచ్చుకోవడమే లక్ష్యంగా విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో "హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్‌లో కృత్రిమ మేధస్సు" అనే అంశంపై రెండు రోజుల జాతీయ స్థాయి వర్క్‌షాప్ ఘనంగా ప్రారంభమైంది. కేంద్ర ప్రభుత్వ ప్రధాన్ మంత్రి ఉచ్చ తర్ శిక్షా అభియాన్ పథకం సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ప్రారంభోత్సవం మరియు ముఖ్య అతిథుల ప్రసంగం:
విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా.కె.సునీత జ్యోతి ప్రజ్వలన చేసి వర్క్‌షాప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఉద్యోగ నియామకాలు, శిక్షణ, మరియు పనితీరు మూల్యాంకనం వంటి విభాగాలలో ఏఐ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. ఇలాంటి వర్క్‌షాప్‌లు విద్యార్థులు, పరిశోధకులు పరిశ్రమల అవసరాలకు తగ్గట్టుగా నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు.

**కీలక ఉపన్యాసం:**
ప్రముఖ ఏఐ మరియు బిహేవియరల్ సైన్స్ నిపుణుడు, 'హ్యూమలిటిక్స్ సమస్త ' వ్యవస్థాపకుడు మిస్టర్ వినోద్ నాయర్ రిసోర్స్ పర్సన్‌గా హాజరై లోతైన అవగాహన కల్పించారు.
డేటా విప్లవం: సంప్రదాయ పద్ధతుల నుంచి హెచ్.ఆర్ విభాగం డేటా ఆధారిత విధానాల వైపు మళ్లాలని ఆయన సూచించారు.
ప్రవర్తనా విశ్లేషణ: ఉద్యోగుల ప్రవర్తనను అంచనా వేయడంలో ఏఐ ఏ విధంగా విప్లవాత్మక మార్పులు తెస్తుందో వివరించారు.
వక్తల విశ్లేషణ:
ఆచార్య జి. విజయనంద్ కుమార్ బాబు: ఉన్నత విద్యా సంస్థల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి పీఎం ఉష పథకం ఎలా తోడ్పడుతుందో వివరిస్తూ, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా కోర్సులను రూపొందించాలని కోరారు.
ఆచార్య సుజా ఎస్.నాయర్ (డీన్, కామర్స్ & మేనేజ్‌మెంట్): బోధన, పరిశోధన రంగాల్లో ఏఐ వినియోగం వల్ల కొత్త అవకాశాలు వస్తాయని, అంతరశాఖీయ పరిశోధనలకు ఇది పునాది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్. విజయ, ఆర్గనైజింగ్ సెక్రటరీ డా. జి.సాయి శ్రవంతి, డా.జె.విజేత, కో-కోఆర్డినేటర్ ఎ.గాయత్రి, డా.పి.శ్రీవల్లి, కోట నీలమణి కాంతతో పాటు పెద్ద సంఖ్యలో అధ్యాపకులు, పరిశోధన విద్యార్థులు పాల్గొన్నారు.

# "జెండా వీధిలో కాకాణి పర్యటన"







**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగరంలోని జెండా వీధిలో శాసన మండలి సభ్యులు, నెల్లూరు నగర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఇంచార్జ్ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, తదితరులతో కలిసి పర్యటించిన మాజీ మంత్రివర్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి ప్రముఖ జర్నలిస్ట్ నయీమ్ ఖాన్ శస్త్ర చికిత్స చేయించుకోవడంతో పరామర్శించిన పర్వత రెడ్డి, కాకాణి. జెండా వీధిలోని పలువురు నాయకులను, పలు దుకాణాల యజమానులతో పర్వత రెడ్డి, కాకాణి మాటా, మంతీ జెండా వీధి పర్యటనలో ముస్లిం సోదరులు చూపించిన ఆదరాభిమానాలు పట్ల ధన్యవాదాలు తెలియజేసిన పర్వత రెడ్డి, కాకాణి.

# దేశవ్యాప్తంగా ఎరువుల ప్రయోగశాలలకు ఎంత నిధులు ఖర్చు చేశారు?

## - లోక్‌సభలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్న




**నెల్లూరు, (రాజధాని వార్తలు):** దేశవ్యాప్తంగా ప్రస్తుతం పనిచేస్తున్న ఎరువుల ప్రయోగశాలల బలోపేతానికి ఎన్ని నిధులు ఖర్చు చేశారని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆరా తీశారు. ఈ మేరకు శుక్రవారం లోక్‌సభలో ఆయన పలు అంశాలపై ప్రశ్నించారు. దేశంలో ప్రస్తుతం పనిచేస్తున్న ఎరువుల పరీక్ష ప్రయోగశాలలు, వాటి సామర్థ్యం, గత ఐదేళ్లలో ప్రయోగశాలలు పరీక్షించిన మొత్తం ఎరువుల నమూనాల సంఖ్య, దేశవ్యాప్తంగా సకాలంలో పరీక్షలు, నాణ్యత అమలును నిర్ధారించడానికి తీసుకున్న చర్యలు, ఖాళీల భర్తీ వివరాలపై వివరాలు కోరారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నలకు కేంద్ర రసాయనాలు మరియు ఎరువుల శాఖ సహాయ మంత్రి అనుప్రియ పటేల్ సమాధానం ఇచ్చారు. దేశవ్యాప్తంగా 84 (కేంద్ర ప్రభుత్వం 4, రాష్ట్ర ప్రభుత్వాలు 80) ఎరువుల పరీక్షల ప్రయోగశాలలు ఉన్నాయని, వాటి 2024-25 వార్షిక సామర్థ్యం 1,88,236 అన్నారు. ఇక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 3 ఎరువుల ప్రయోగశాలలు (అనంతపురం, బాపట్ల, తాడేపల్లిగూడెం) ఒక్కోదాని సామర్థ్యం 3500 అన్నారు. దేశవ్యాప్తంగా 2024-2025 సంవత్సరానికి గాను దేశవ్యాప్తంగా ప్రయోగశాలల నిర్వహణకు రూ.202.25 కోట్లు మంజూరు చేయగా.. ఇప్పటివరకు ఖర్చు చేయలేదన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని 3 ప్రయోగశాలలకు రూ.8.81 కోట్లు మంజూరు చేశామన్నారు. ఇక ఏపీకి 2020-21లో రూ.8.92 కోట్లు, 2021-22లో రూ.1.68 కోట్లు, 2022-23లో రూ. 4.37 కోట్లు, 2023-24లో రూ.9.52 కోట్లు మంజూరు చేయగా.. రూ. 4.20 కోట్లు ఖర్చు చేశారన్నారు. మిగతా ఏ సంవత్సరంలోనూ ఖర్చు చేసిన దాఖలాలు లేవన్నారు. ప్రయోగశాలల్లో ఖాళీలను భర్తీ చేయడానికి తీసుకున్న చర్యలు రాష్ట్రానికి రాష్ట్రానికి మారుతూ ఉంటాయని, స్థానిక రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రయోగశాలల లక్ష్యం, సిబ్బంది, ఖాళీలను భర్తీ చేసే విధానాన్ని నిర్ణయించే అధికారం ఉందన్నారు. ఎరువుల సకాలంలో పరీక్ష కోసం, వ్యవసాయం మరియు రైతు సంక్షేమ శాఖ ఎరువుల నియంత్రణ ఉత్తర్వును నోటిఫై చేసిందని, 1985లో ప్రయోగశాలలకు పరీక్షా ప్రోటోకాల్, విశ్లేషణ పరికరాల సమయ పరిమితిని నిర్దేశించారన్నారు. కేంద్ర ప్రభుత్వం & రాష్ట్ర ప్రభుత్వం నోటిఫై చేసిన అన్ని ప్రయోగశాలలు ఎరువుల విశ్లేషణ కోసం ఇలాంటి పరీక్షా ప్రోటోకాల్‌ను అనుసరించాల్సి ఉంటుందని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎరువుల నియంత్రణ ఉత్తర్వు,-1985 ప్రకారం రైతులకు పంపిణీ చేసిన ఎరువుల నాణ్యతను తనిఖీ చేయడానికి/నిర్ధారించడానికి ఎరువుల తనిఖీదారులను నియమిస్తాయని, ఎరువులు తయారు చేయబడిన/దిగుమతి చేయబడిన లేదా నిల్వ చేయబడిన, అమ్మకానికి ప్రదర్శించబడిన ఏదైనా ప్రాంగణంలోకి ప్రవేశించి శోధించడానికి ఎరువుల తనిఖీదారులకు అధికారం ఉంటుందన్నారు. నాణ్యత నియంత్రణను ఉల్లంఘిస్తే తప్పకుండా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఎరువుల నియంత్రణ ఉత్తర్వు,-1985 ఉల్లంఘనకు జరిమానాలు, 3 నెలలు లేదా అంతకంటే ఎక్కువ ఏడు సంవత్సరాల వరకు జరిమానాతో లేదా లేకుండా జైలు శిక్ష విధించవచ్చన్నారు.

# "జానకి రామిరెడ్డికి కాకాణి నివాళి"









**గూడూరు, (రాజధాని వార్తలు):** గూడూరు నియోజకవర్గం, చిలుకూరు మండలం, వరగలి గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యరటపల్లి జానకి రామిరెడ్డి పార్థివ దేహానికి శాసన మండలి సభ్యులు మేరిగ మురళీధర్‌తో కలిసి నివాళులు అర్పించిన అనంతరం కాకాణి మాట్లాడుతూ జానకిఅన్న అకాల మరణం జీర్ణించుకోలేక పోతున్నా..ఎక్కడ కన్పించినా సోదరా..అని నోరారా పిలిచే జానకిఅన్న ఇక లేడు అన్న చేదు నిజాన్ని భరిం చలేకపోతున్నా నా తండ్రి కాకాణి రమణారెడ్డి హయాం నుండి మా కుటుంబంతో అత్యంత సన్నిహిత సంబంధాలు కలిగిన మంచి వ్యక్తి జానకిఅన్నను కోల్పోవడం దురదృష్టం. నేను జిల్లా పరిషత్ చైర్మన్‌గా ఎన్నికైనప్పుడు, రెండుసార్లు శాసనసభ్యుడిగా విజయం సాధించినప్పుడు, మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ప్పుడు, ఆయన వ్యక్తం చేసిన ఆనందం, అనుభూతి, మాటలకు అందనిది జానకి అన్న స్థానిక ప్రజలతో మమేకమైన తీరు, అండగా నిలిచిన విధానం, ఎప్పటికీ ఆదర్శం జానకి అన్న లేని లోటు ఎవరు పూడ్చలేనిది. జానకి అన్న దూరం కావడం వ్యక్తిగతంగా నాకు, మా కుటుంబానికి తీరని లోటు. జానకి అన్న ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నా. జానకి అన్న లేని లోటు తట్టుకొని ముందుకు నడిచే ధైర్యాన్ని కుటుంబ సభ్యులకు, ఆయన అభిమానులకు, బంధువులకు, స్నేహితులకు ప్రసాదించమని దేవుడిని వేడుకుంటున్నా. జానకి అన్నకు బాధాతప్త హృదయంతో, బరువైన గుండెలతో ఘనమైన నివాళులు అర్పిస్తున్నా.

# చినమరికిలో ఈ-కేవైసీ ప్రక్రియను పరిశీలించిన జేసీ



**పార్వతీపురం, (రాజధాని వార్తలు):** పార్వతీపురం మండలం చినమరికి గ్రామంలో జరుగుతున్న పట్టాదారు పాస్ పుస్తకాల డ్రాఫ్ట్ ఈ-కేవైసీ వెరిఫికేషన్ ప్రక్రియను జిల్లా జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన క్షేత్రస్థాయిలో రికార్డులను పరిశీలించి, రెవెన్యూ సిబ్బందికి మరియు రైతులకు పలు సూచనలు చేశారు. భూ రికార్డుల ప్రక్షాళనలో భాగంగా జరుగుతున్న ఈ-కేవైసీ ప్రక్రియలో ఎటువంటి తప్పులు దొర్లకూడదని, ప్రతి రైతు సమాచారం ఖచ్చితంగా ఉండాలని జేసీ ఆదేశించారు. సాగులో ఉన్న రైతులు మరియు పట్టాదారులు తమ ఆధార్ వివరాలతో ఈ-కేవైసీని సకాలంలో పూర్తి చేసుకోవాలని ఆయన కోరారు. గ్రామ రెవెన్యూ అధికారులు మరియు సచివాలయం సిబ్బంది ఇంటింటికీ వెళ్లి, పెండింగ్‌లో ఉన్న వెరిఫికేషన్లను త్వరితగతిన పూర్తి చేయాలని స్పష్టం చేశారు. పట్టాదారు పాస్ పుస్తకాలలో ఏవైనా అభ్యంతరాలు లేదా సవరణలు ఉంటే, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని గ్రామస్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్, రెవెన్యూ సిబ్బంది మరియు గ్రామ సచివాలయ ప్రతినిధులు పాల్గొన్నారు.

# పెద్ద పులి చిక్కింది...ఊపిరి పీల్చుకున్న ప్రజలు

## - కూర్మాపురంలో హై డ్రామా...అటవీ పోలీస్ శాఖల కృషి



**మండపేట, (రాజధాని వార్తలు):** మండపేట నియోజవర్గం రాయవరం మండలం కూర్మ పురంలో ఎట్టకేలకు పెద్దపులి అధికారుల చేతికి చిక్కింది. గురువారం నుంచి ఈ ప్రాంతంలో పులి సంచరిస్తుందన్న వార్త ప్రజల్లో కునుకు లేకుండా చేసింది. రాజానగరం మండలం నుండి మండపేట నియోజకవర్గం మండపేట మండలం వేములపల్లి కేశవరం ద్వారపూడి ప్రాంతాల్లో సంచరిం చినట్లు అటవీ పోలీస్ శాఖ అధికారులు అధికారికంగా ధ్రువీక రించారు. ఈ నేపథ్యంలో ముందస్తు చర్యలు చేపట్టారు. శుక్రవారం ఉదయం రాయవరం మండలం కూర్మాపురంలోని ఒక పాత పెంకు టిల్లులో ఉన్నట్టు అక్కడి స్థానికులు గుర్తించారు. పులి గాండ్రింపులు విన్నారు. ఈ నేపథ్యంలో సమాచారం అందు కున్న జిల్లా అటవీ శాఖ తూర్పుగోదావరి జిల్లా పోలీసులు రెస్క్యూ టీంతో అక్కడికి హుటాహుటిన చేరుకున్నారు. డ్రోన్ కెమెరాతో పులిజాడను గుర్తించారు. ఈలోగా ఆ భవనం నుంచి పులి బయ టకు వచ్చి పంటచేలలో అటు ఇటు యదేచ్ఛగా సంచరించింది. ప్రజలు పులిని చూసి తమ వీడియోలో దృశ్యాలు బంధించారు. పెద్ద ఎత్తున హాహాకారాలు చేశారు. కొంత దూరం ప్రయాణం చేసిన పులి తిరిగి దిశను మార్చుకుని కూర్మాపురంలోని ఒక తాటాకు పాకలోకి వెళ్ళింది. అక్కడే ఉన్న లేక దూడను తింటూ కూర్చున్నట్లు అధికారులు గమనించారు. ఆ పాక చుట్టూ వల ఏర్పాటు చేశారు. బయటకు వచ్చిన వెంటనే అప్పటికే సిద్ధంగా ఉన్న సిబ్బంది మత్తు ఇంజక్షన్లు ఇచ్చారు. దీంతో మత్తుగా పడి పోయి ఉన్న పులి వద్దకు వెళ్లి బంధించి బోనులో ఎక్కించారు. ఇక్కడి నుండి సురక్షిత ప్రాంతానికి తరలిస్తున్నట్లు అటవీ అధికారులు వెల్లడించారు. ఉదయం సమాచారం అందుకున్న రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అక్కడికి వెళ్లి పరిస్థితి సమీక్షించారు. అధికారులకు సహకరించాలని గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. అనంతరం సాయంత్రం సంధ్యా సమయంలో పులి అధికారులకు చిక్కింది. రిస్కీ టీంలో అధికారులు ఉదయం నుంచి కృషి చేశారు. గత నాలుగైదు రోజులుగా జిల్లా వ్యాప్తంగా పులి సంచరిస్తుందని సమాచారంతో ప్రజలు ఆందోళన చెందారు. ఈ క్రమంలో పులి పట్టుబడటంతో జనం ఊపిరి పీల్చుకున్నారు.

# సంపాదకీయం

## మత జాతీయవాదం భారత్‌కు మేలు చేసేనా?

'పాకిస్థాన్ తన ముస్లిమేతర పౌరులను ఎంతగా దురవస్థలకు గురి చేసినా మనం మన మైనారిటీ మతస్థుల పట్ల నాగరీక రీతిలో వ్యవహరించాలి. మన అల్పసంఖ్యాక వర్గాలకు పూర్తి భద్రత కల్పించి, ఒక ప్రజాస్వామిక రాజ్యంలో పౌరులకు ఉండే హక్కులు అన్నిటినీ మన ముస్లిం మైనారిటీలకు ఇవ్వాలి'? 1947 అక్టోబర్ 15న ముఖ్యమంత్రులకు రాసిన లేఖలో ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ ఉద్ఘాటించిన మాటలవి. లౌకిక వాదం, మైనారిటీలకు సమానహక్కుల విషయంలో నెహ్రూ నిబద్ధతకు కాంగ్రెస్ పార్టీలోనే సంపూర్ణ ఆమోదం లేదు. స్వతంత్ర భారతదేశ తొలి సంవత్సరాలలోనూ, ఆ తరువాత తన జీవిత పర్యంతం కాంగ్రెస్‌లోనూ, విశాల భారతీయ సమాజంలోనూ మితవాద హిందూ శక్తుల ప్రభావాన్ని సమర్థంగా ప్రతిఘటించేందుకు ప్రధాని నెహ్రూ నిరంతరం కృషి చేశారు. ఆయన మరణానంతర దశాబ్దాలలో మాత్రమే రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్, భారతీయ జనసంఘ్, ఈ పార్టీ ప్రస్తుత అవతారమైన భారతీయ జనతా పార్టీ తమ ప్రభావ ప్రాబల్యాలను పెంచుకున్నాయి. దేశ విభజన అనంతరం భారత్ లౌకికవాద రాజ్యాంగాన్ని రూపొందించుకుని బహుళత్వ, సమ్మిళిత భారతదేశ నిర్మాణాన్ని లక్ష్యంగా ఔదల దాల్చింది. దేశ పాలనా వ్యవహారాలు మత ప్రమేయం లేకుండా జరిగేందుకు తొలి ప్రధాని నెహ్రూ సుస్థిర పునాదులు వేశారు. అయితే మతాన్ని రాజ్య వ్యవహారాలతో మిళితం చేసిన మార్గాన్ని అనుసరించిన పాకిస్థాన్‌కు భారత్ ఇప్పుడు ఆ విషయంలో చేరువవుతోంది! ఈ మెజారిటీవాద ధోరణి ప్రస్తుత పాలక పక్షం వ్యవహారాలలో స్పష్టంగా కనిపిస్తోంది. గత మూడు సార్వత్రిక ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ తరఫున లోక్‌సభకు ఎన్నికైన 800 మందికి పైగా ప్రజా ప్రతినిధులలో ముస్లిం మతస్థులు ఒక్కరూ లేరు! నరేంద్ర మోదీ, అమిత్ షాల నాయకత్వంలో బీజేపీ హిందూ ఓటు బ్యాంకును సృష్టించుకోవడంలో చాలా వరకు సఫలమయింది. హిందూ ఓటర్ల మద్దతు ఆధారంగా తరచూ ఎన్నికలలో విజయాలు సాధిస్తోంది. హిందువులకే ప్రథమ ప్రాధాన్యమిచ్చే రాజకీయాల అజెండా కేంద్రంలోనూ, రాష్ట్రాలలోనూ పదే పదే అధికారాన్ని కైవసం చేసుకునేందుకు తోడ్పడుతుండడంతో సంఘ్ పరివార్ భారతీయ సమాజంలో తన ప్రభావ ప్రాబల్యాలనూ ఇతోధికంగా పెంపొందించుకుంటోంది. ఈ క్రమంలో భారతీయ ముస్లింలను (అప్పుడప్పుడూ భారతీయ క్రైస్తవులను కూడా) పలు విధాలా వేధింపులకు గురి చేస్తోంది. ఆ మైనారిటీ మతస్థుల పట్ల విద్వేషాన్ని ప్రోత్సహిస్తోంది. ముస్లింలు ఒకప్పుడు కేంద్ర కేబినెట్‌లో ప్రధాన మంత్రిత్వశాఖలకు సారథ్యం వహించారు. దౌత్య శ్రేణులకు, గూఢచార వర్గాలకు నాయకత్వం వహించారు. భారత ప్రధాన న్యాయమూర్తులుగా దేశ న్యాయపాలనను నిర్దేశించారు. భారత వాయుసేనకు అధినేతలుగా ఉన్నారు. ఇటీవలి కాలంలో అంటే 2014కు పూర్వం నరేంద్ర మోదీ స్వరాష్ట్రమైన గుజరాత్‌లో రెండు నగరాలు పార్లమెంటులో తమ ప్రతినిధులుగా ముస్లింలను ఎన్నుకున్నాయి. మరి ఇప్పుడో? మన ప్రజా జీవితంలో ప్రముఖ స్థానాలలో ఉన్నవారిలో ఒక్క ముస్లిం కూడా లేడు. కాయ కష్టంతో బతికే ముస్లింలను నిత్యం అనేక విధాలుగా అవమానిస్తున్నారు. ముస్లింల భారతీయ పౌరసత్వాన్ని ప్రశ్నిస్తున్నారు వారి దేశభక్తిని శంకిస్తున్నారు. వారిని లక్ష్యంగా చేసుకుని హింసాకాండకు పాల్పడుతున్నారు. చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని మూకదాడులు చేస్తున్నారు. న్యాయవిరుద్ధంగా ముస్లింల గృహాలను కూల్చివేస్తున్నారు. లౌకికవాద, బహుళత్వ, సమ్మిళిత ప్రజాస్వామ్యమే భారత్ భావన హృదయం. అయితే పాకిస్థాన్‌కు పునాది అయిన మత జాతీయవాదం ప్రాతిపదికను ప్రాథమికంగా ప్రతిబింబించే ఆధిపత్యవాద రాజ్యంగా భారత్‌ను రూపొందించేందుకు బీజేపీ శ్రేణులు ప్రయత్నిస్తున్నాయి. జాతి జీవనంలోని వివిధ రంగాలలో ఇది ప్రతీకాత్మకంగాను, ఆచరణాత్మకంగాను కనిపిస్తోంది. పాలకపక్షం మాటలు, చేతలు ఆ లక్ష్య పరిపూర్తిని మరింత త్వరితం చేసేవిగా ఉన్నాయి. హిందూ మెజారిటీవాదం మే 2014 నుంచే ప్రారంభం కాలేదు. దానికి సుదీర్ఘ చరిత్ర ఉన్నది. 19వ శతాబ్దిలో హిందూ మిషనరీ సొసైటీల కార్యకలాపాలు, 20వ శతాబ్దిలో హిందూ మహాసభ రాజకీయాలు, 1925లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆవిర్భావం ఆ చరిత్రలో భాగాలే. రాజ్య వ్యవహారాలలో మత ప్రమేయం లేకుండా ఉండేందుకు నెహ్రూ నిరంతరం అప్రమత్తంగా ఉండేవారు. అయితే ఆయన మనవడు రాజీవ్‌గాంధీ షా బానో కేసులో సుప్రీంకోర్టు తీర్పు ఫలితంగా ఉత్పన్నమైన సంక్లిష్ట రాజకీయ పరిస్థితులలో అనుసరించిన విధానాలు హిందూత్వ శక్తుల ప్రభావశీలత పెరుగుదలకు ఆలంబన అయ్యాయి. పాలనా వ్యవహారాలను మత ప్రాతిపదికన నడపడంతో ముస్లిం మత తీవ్రవాదుల కంటే హిందూ మత తీవ్రవాదులు ఎక్కువగా లబ్ధి పొందారు. రాజీవ్ ప్రభుత్వం అయోధ్యలోని వివాదాస్పద బాబ్రీ మసీదు తాళాలు తెరవడంతో ఆ మసీదును కూల్చివేసి దాని స్థానంలో రామాలయాన్ని నిర్మించేందుకు సంఘ్ పరివార్ దేశ వ్యాప్తంగా ఉద్యమాన్ని ప్రారంభించింది. 1984 సార్వత్రిక ఎన్నికలలో కేవలం రెండే రెండు స్థానాలలో గెలిచిన బీజేపీ దశాబ్దంన్నర కాలంలో దేశంలో అగ్రగామి జాతీయ రాజకీయ పక్షంగా ఆవిర్భవించింది. బీజేపీ ప్రథమ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజపేయి పాలనా శైలిలో మెజారిటీవాద ప్రేరణలు ఉండేవి కావు. ఆయన పార్టీ అనేక సంకీర్ణ భాగస్వామ్య పక్షాలతో కలిసి పనిచేయవలసి ఉండడంతో ఆయన సంయమనంతో వ్యవహరించేవారు. సార్వత్రిక ఎన్నికలలో వరుసగా రెండుసార్లు మంచి మెజారిటీతో విజయం సాధించిన బీజేపీ రెండో ప్రధానమంత్రి, మూడోసారి సాధారణ మెజారిటీని సాధించుకోలేకపోయినప్పటికీ పాలనా వ్యవహారాలలో 'హిందువులకే ప్రథమ ప్రాధాన్యం అజెండా'ను అమలు పరుస్తున్నారు.

# గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్, విశాఖపట్నం మెట్రో రీజియన్ డెవలప్‌మెంట్ అధికారులతో మంత్రి నారాయణ సమీక్ష

**- వీఎంఆర్డీఏ మాస్టర్ ప్లాన్,ఇతర అభివృద్ధి పనులు వేగవంతం చేయడంపై సమీక్ష**
**- జీవీఎంసీ పరిధిలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై చర్చించిన మంత్రి - వెలంపేట ముఠికివాడలో నివసిస్తున్న 177 మందికి ఇళ్లు నిర్మించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన మంత్రి**
**- విశాఖపట్నం సమగ్ర నీటి రక్షణ ప్రణాళికపై చర్చించిన మంత్రి నారాయణ**





**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** విశాఖపట్నం పూర్ణా మార్కెట్ సమీపంలో ఉన్న వెలంపేట ముఠికివాడ బాధితులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది...ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశా లతో పురపాలక శాఖ మంత్రి నారాయణ ఇటీవలే ఈ ముఠికి వాడలో పర్యటించి అక్కడ నివసిస్తున్న వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు... తాము ఇళ్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నామని...తమకు ఇళ్లు కట్టించాలని వారు కోరారు...దీంతో వెలంపేటలో నివసిస్తున్న 177 కుటుంబాలకు ఇళ్ల నిర్మాణానికి మంత్రి నారాయణ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు..అయితే ఇళ్ల నిర్మాణంలో ఆర్థికపరమైన అంశాల్లో ఎలా ముందుకు వెళ్లాలనే దానిపై త్వరలోనే నిర్ణయం తీసుకోనున్నారు..అమరావతిలోని మున్సిపల్ శాఖ ప్రధాన కార్యాలయంలో గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్, విశాఖపట్నం మెట్రో రీజియన్ డెవలప్ మెంట్ అధికారులతో మంత్రి నారాయణ సమీక్ష చేసారు..ఈ సమీక్షకు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్,వీఎంఆర్డీఏ కమిషనర్ తేజ్ భరత్, టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ విద్యుల్లత, ఇతర అధికారులు హాజరయ్యారు. వీఎంఆర్డీఏ మాస్టర్ ప్లాన్ నోటిఫికేషన్ ఇప్పటికే విడుదల చేసి ప్రజల నుంచి అభ్యంతరాలు, సూచనలు తీసుకున్నారు..పెద్ద ఎత్తున వచ్చిన సూచనలతో మరోసారి నోటిఫికేషన్ విడుదల చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు..మాస్టర్ ప్లాన్‌లో మొత్తం 15 రోడ్లు నిర్మించాల్సి ఉండగా...మొదటి దశలో 7 రోడ్లను త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి నారాయణ అధికారులను ఆదేశించారు...విశాఖపట్నంలో కైలాసగిరి, కంభాలకొండ, జూపార్క్‌లను కలిపి టూరిజం సర్క్యూట్ గా అభివృద్ధి చేయడంపై చర్చించారు...టూరిజం శాఖ అధికారులతో కలిసి పర్యాటకంగా మరింత అభివృద్ధి చేయడంపై దృష్టి సారించాలని మంత్రి నారాయణ వీఎంఆర్డీఏ కమిషనర్ కు సూచించారు. వీఎంఆర్డీఏ పరిధిలో అక్రమ భవనాలు,లే అవుట్ల ను క్రమబద్ధీకరించుకునేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు...అలాగే పీపీపీ విధానంలో చేపట్టే ప్రాజెక్ట్ లపైనా మంత్రి చర్చించారు. వీఎంఆర్డీఏ, జీవీఎంసీ అధికారులు సమన్వయంతో అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్లాలని మంత్రి నారాయణ అధికారులకు సూచించారు. మరోవైపు విశాఖ పూర్ణామార్కెట్ సమీపంలోని వెలంపేట ముఠికివాడలో నివసిస్తున్న 177 మందికి ఇళ్లు నిర్మించేందుకు మంత్రి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు...ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన ప్లాన్ ను జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ మంత్రికి వివరించారు...విశాఖపట్నం సమగ్ర నీటి రక్షణ ప్రణాళికపై కూడా ఈ సమావేశంలో మంత్రి నారాయణ అధికారులతో చర్చించారు..విశాఖపట్నం చుట్టుపక్కల పరిశ్రమలకు నీటి సరఫరాకు ఇప్పటికే డీపీఆర్‌లు సిద్ధం చేసినట్లు అధికారులు మంత్రికి వివరించారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించడంతో పాటు ఆర్థికంగా కూడా బలోపేతం కావడంపై జీవీఎంసీ, వీఎంఆర్డీఏ దృష్టి పెట్టాలని మంత్రి నారాయణ అధికారులకు సూచించారు.

# జర్నలిస్టు వెంకటరెడ్డికి పరామర్శ - త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టులు ఫెడరేషన్ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ సభ్యులు జర్నలిస్టు పూతి వెంకటరెడ్డిని శుక్రవారం జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు ఫెడరేషన్ విశాఖ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీలు డి. రవికుమార్ పిఎస్ ప్రసాద్ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ విశాఖ జిల్లా అధ్యక్షులు జగన్మోహన్ జాయింట్ సెక్రెటరీ రాజశేఖర్ తదితరులంతా పరామర్శించారు. తాజాగా వెంకటరెడ్డి అనారోగ్యం బారిన పడ్డారు. దీంతో ఆయన కుటుంబ సభ్యులు తొలుత గాజువాక ఆసుపత్రిలో చేర్పించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం నగరంలోని కేజీహెచ్ ఎదురుగా ఉన్న ఆయుష్మాన్ భవ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి ఎండి సమాజ సేవకుడు కర్రి స్వామితో వెంకటరెడ్డి ఆరోగ్య విషయం గంట్ల శ్రీనుబాబు అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని శ్రీనుబాబు ఈ సందర్భంగా ఆసుపత్రి ఎండి స్వామిని కోరారు. అలాగే వెంకటరెడ్డి కుటుంబ సభ్యులతోనూ మాట్లాడి గంట్ల శ్రీనుబాబు ధైర్యం చెప్పారు. వెంకట్ రెడ్డికి భరోసా కల్పించారు. తామంతా అండగా ఉంటామని శ్రీను బాబు చెప్పారు. ఆరోగ్యవంతంగా త్వరగా కోలుకోవాలని జర్నలిస్టు మిత్రులు ఆకాంక్షించారు.

# నిమోనియా పేషెంట్‌కు రూ. 5,000లు సాయం చేసిన వాసుపల్లి

**- ఆరోగ్యశ్రీ, బీమా సంస్థలకు ఇస్తే పేదలకు వైద్యం దూరం - కార్యకర్త కుటుంబానికి అండగా దక్షణ మాజీ ఎమ్మెల్యే గణేశ్ కుమార్**

**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాల్సిన ఎన్‌టీఆర్ వైద్య సేవ (ఆరోగ్యశ్రీ).. బీమా సంస్థలకు ఇస్తే పేదలకు వైద్యం దూరం అవుతుందని దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ విచారం వ్యక్తం చేశారు. సూర్యబాగ్ కాలనీకి చెందిన కొండా నేస్తలు కొంత కాలంగా నిమోనియాతో చెస్ట్ ఇన్ఫెక్షన్తో బాధ పడుతున్నారు. 31 వార్డ్ వైసిపి అధ్యక్షుడు దొడ్డి బాపు ఆనంద్ ద్వారా వైసిపి వార్డు మహిళ నాయకురాలు కొండా రమా భర్త ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని శుక్రవారం కుమారుడు వాసుపల్లి సూర్యతో కలిసి మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. వారి కుటుంబానికి అండగా నిలుస్తూ 5000 /- మెడికల్ ఖర్చులకు సాయం అందించారు. బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ పథకం నిర్వీర్యం అయిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. గత వైసీపీ సర్కార్ హయంలో చికిత్సల సంఖ్య పెంచడమే కాకుండా ఆస్పత్రిలో చికిత్స వ్యయం ఏడాదికి 25 లక్షలకు పెంచిన ఘనత జగన్‌దే అని గుర్తు చేశారు. ఇలాంటి పథకాన్ని కూటమి సర్కార్ బీమా సంస్థలకు అప్పగించే కుట్ర పన్నడం



దురదృష్టకరం అని దుయ్యబట్టారు. పేదలకు అందాల్సిన పథకాలు వైద్యం ప్రభుత్వం బాధ్యతని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గంట శ్రీను, కంద్రగుల నాయుడు, రామ్ మాస్టర్, పిలక మోహన్, కనుకుల్లా, ధోని, మోహన్ సీపీ, త్రినాధ్, రమా, బందారు నాగరాజు, ఒమ్మి చిన్న రావు, నాగరాజు, అరుగుల రాజు, ఆకుల శ్యామ్, శ్రీనివాసు, పెంటకోట బాబు రావు, దినేష్, 31వ వార్డు వైసిపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సకాలంలో రేషన్ సరుకులు అందించాలి... రేషన్ షాపుల తనిఖీల్లో ఆర్డీవో శ్రీరమణి ఆదేశం



**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** ప్రజలకు అందించే రేషన్ సరుకులు నాణ్యమైనవిగా సకాలంలో అందించాలని పెద్దాపురం ఆర్డీవో కె శ్రీరామణి ఆదేశించారు. పెద్దాపురం రెవెన్యూ డివిజన్ పరిధిలోని పెద్దాపురం మండలంలో 0485016, జగ్గంపేట మండలంలోని 0418032 నంబర్లు గల రేషన్ షాపులను గురువారం ఆర్డీవో ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు చేపట్టినట్టు ఆర్డీవో చెప్పారు. ఈ సందర్భంగా జరిపిన తనిఖీల్లో రేషన్ షాపు పని వేళలు, సరుకుల పంపిణీ విధానం, సరుకుల నాణ్యత లను ఆర్డీవో పరిశీలించామన్నారు. అలాగే రేషన్ షాపులో రికార్డులను తనిఖీ చేసి, రేషన్ దుకాణాల పనితీరుపై కార్డు దారులను కలిసి వారి అభిప్రాయాలను సేకరించామన్నారు. ఈ సందర్భంగా డీలర్లతో మాట్లాడుతూ ప్రభుత్వం పేదల కోసం అందిస్తున్న రేషన్ సరుకుల విషయంలో డీలర్లు ఎలాంటి అవకతవకలకు పాల్పడరాదని, ప్రభుత్వం ఇచ్చిన నాణ్యమైన సరుకులను నిర్ణీత సమయంలోనే లబ్ధిదారులకు అందించాలని ఆదేశించామన్నారు. దుకాణాల పనితీరుపై ఎలాంటి ఫిర్యాదులు వచ్చిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆమె హెచ్చరించారు.

# విద్యార్థులకు వ్యర్థాల నిర్వహణపై అవగాహన అవసరం




**సామర్లకోట, (రాజధాని వార్తలు):** వ్యర్థ పదార్థాల నిర్వహణపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి. స్వచ్ఛత, పరిశుభ్రత తోనే ఆరోగ్యకర సమాజ స్థాపన సాధ్యపడుతుందని స్వచ ఆంధ్ర కార్పొరేషన్ ఎక్స్పర్ట్ వాడకెళ్ళ ప్రదీప్, హెచ్‌ఎం తోటకూర సాయి రామకృష్ణ, వార్డు కౌన్సిలర్ బలుసు శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం సాయంత్రం స్థానిక పి.ఎం.శ్రీ మున్సిపల్ హైస్కూల్ అయోధ్య రామపురం ప్రధానోపాధ్యాయులు తోటకూర సాయి రామకృష్ణ ఆధ్వర్యంలో వేస్ట్ మేనేజ్మెంట్‌పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఐఈసిసిబి నిపుణులు వాడకెళ్ళ ప్రదీప్ విద్యార్థులకు వ్యర్థ పదార్థాల నిర్వహణపై ప్రాక్టికల్‌గా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ బలుసు శ్రీనివాసు పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ప్లాస్టిక్ రహిత పట్టణ స్థాపనలో భాగస్వాములు కావాలన్నారు. మన ఇల్లు మన వీధి, మన పాఠశాల శుభ్రంగా ఉంచుకొనే బాధ్యత తీసుకోవాలన్నారు. వార్డు శానిటరీ సెక్రటరీ చుక్కన సాయి చరణ్ మూడు డస్ట్ బిన్‌ల వినియోగంపై వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రాజు తదితరులు టీచర్లు బి ఆర్ ఎస్ శివకుమార్, ఎన్ హరనాథ్, లక్ష్మీ దుర్గ, శిరీష, టి ఎస్ పద్మావతి, బబిత, సైదున్నిసా బేగం, తదితరులు పాల్గొన్నారు.

# సారా కేసులో ఒక సంవత్సరం జైలు... రెండు లక్షలు జరిమానా విధించిన కోర్టు

**సామర్లకోట, (రాజధాని వార్తలు):** నాటుసారా విక్రయం కేసులో సామర్లకోట మండ లం పిబి దేవం గ్రామానికి చెందిన పులిదిండి పోతురాజు (37)కు ఒక సంవత్సరం కాలం జైలు, లక్ష రూపాయలు జరిమానా విధిస్తూ కాకినాడ ఎక్సైజ్ జె ఎఫ్ సి ఎం జడ్జి ఆనం నాగమల్లేశ్వరి తీర్పునిచ్చారు. పెద్దాపురం డిఎస్పి డి శ్రీహరిరాజు, సామర్ల కోట సిఐ ఏ కృష్ణ భగవాన్లు అందించిన వివరాలు ప్రకారం జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ సూచనల మేరకు పెండింగ్ ట్రయల్ కేసులలో త్వరితగతిన ట్రైల్ జరిపించి కేసులలో ముద్దాయిలకు శిక్ష పడేలా చేయాలని ఇచ్చిన ఉత్తర్వులు మేరకు పెద్దాపురం డిఎస్పీ శ్రీహరిరాజు, కృష్ణ భగవాన్‌లు ప్రత్యేకంగా మానిటర్ చేసి సాక్షులను సరైన సమయంలో బ్రీఫ్ చేసి ప్రవేశపెట్టినట్టు తెలిపారు. సామర్లకోట మండలం పెదబ్రహ్మదేవం గ్రామానికి చెందిన పులిదిండి పోతురాజు 5 లీటర్ల సారా కలిగి ఉండి దానిని విక్రయించడానికి చూస్తుండగా అప్పటి ఎస్‌ఐ మొండి సింహాద్రి తన సిబ్బందితో దాడి చేసి ముద్దాయిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసారన్నారు. అప్పటి ఎస్‌ఐ బి అభిమన్యు ఛార్జ్‌షీట్ నమోదు చేయడం జరిగిందన్నారు. ప్రోహిబిషన్ అండ్ ఎక్సయిజ్ కేసుల ప్రత్యేక జెఎఫ్ సీఎం కోర్టు జడ్జ్ ఆనం నాగ మల్లీశ్వరి ఈ కేసులో ఒక సంవత్సరం జైలుశిక్ష, రెండు లక్షల రూపాయలు జరిమానా విధించడం జరిగిందన్నారు. కాగా ఈ కేసులో ప్రాసెక్యూషన్ తరఫున ఏపీపి ఎన్ రాధిక వాదనలు వినిపించగాకానిస్టేబుల్ దుర్గేష్ సాక్షులను సకాలంలో కోర్టులో ప్రవేశపెట్టిన్నట్టు వారు తెలిపారు.

# ఐకాన్ స్టార్ మూవీతో రష్మిక సరికొత్త అడుగు?



'పుష్ప 2' సినిమాతో ప్రపంచ వ్యాప్తంగా బ్లాక్ బస్టర్ హిట్‌ని సొంతం చేసుకున్న బన్నీ ఈసారి దానికి మించిన సినిమాతో ప్రేక్షకుల్ని సర్‌ప్రైజ్ చేయాలని ఫిక్స్ అయ్యాడు. ఇందులో భాగంగానే పాన్ ఇండియాకు మించి పాన్ వరల్డ్ స్టోరీతో సరికొత్త ప్రపంచాన్ని పరిచయం చేయబోతున్నాడు. బాలీవుడ్ క్రేజీ హీరోయిన్ దీపికా పదుకునే ఇందులో మెయిన్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కథానాయకుడిగా నటిస్తున్న భారీ పాన్ వరల్డ్ మూవీని కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ అత్యంత భారీ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న విషయం తెలిసిందే. ఎం౦౦22లీ౦6 అనే వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ మూవీని హాలీవుడ్ స్థాయికి ఏ మాత్రం తగ్గని విధంగా హై టెక్నికల్ వ్యాల్యూస్‌తో తెరకెక్కిస్తున్నారు. సన్ పిక్చర్స్ అధినేత కళానిధి మారన్ ఈ మూవీ కోసం పలువురు హాలీవుడ్ టెక్నీషియన్స్‌ని రంగంలోకి దించేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే భారీ క్రేజ్‌ని సొంతం చేసుకున్న ఈ మూవీలో దీపిక పదుకునే తో పాటు నేషనల్ క్రష్ రష్మిక మందన్న కూడా నటిస్తోంది. అధికారికంగా టీమ్ ఈ విషయాన్ని వెల్లడించలేదు కానీ రష్మిక మాత్రం ఈ మూవీ సెట్‌లోకి తాజాగా అడుగుపెట్టింది. అల్లు అర్జున్, రష్మిక, 'కుబేర' ఫేమ్ జిమ్ సర్భ్‌లు పాల్గొనగా పలు కీలక యాక్షన్ ఘట్టాలని ఇండోర్ సెట్టింగ్స్‌లో చిత్రీకరిస్తున్నారు. అట్లీ అత్యంత భారీ స్థాయిలో రూపొందిస్తున్న ఈ మూవీలో బన్నీ సూపర్ హీరో తరహా క్యారెక్టర్‌లో కనిపించబోతున్నాడు. తనకు తగ్గ స్థాయిలో రష్మిక క్యారెక్టర్ కూడా ఇందులో సాగుతుందని, తనపై కూడా భారీ యాక్షన్ సీక్వెన్స్ ఉంటాయని వార్తలు వినిపిస్తున్నాయి. అంతే కాకుండా ఈ పవర్ ఫుల్ క్యారెక్టర్ కోసం రష్మికని బన్నీ రిఫర్ చేశాడని, తన క్యారెక్టర్ ఈ మూవీలో నెగెటీవ్ షేడ్స్‌తో సాగుతుందని ఇన్ సైడ్ టాక్.


అదే నిజమైతే రష్మిక అటెమ్ట్ చేస్తున్న మరో సరికొత్త తరహా క్యారెక్టర్ అవుతుందని, తన కెరీర్‌కి మరో కొత్త అడుగు అవుతుందని నెట్టింట ప్రచారం జరుగుతోంది. రష్మిక క్యారెక్టర్ ఇందులో పూర్తి స్థాయిలో నెగెటివ్ షేడ్స్‌తో ఉండదని, కథలో గ్రే షేడ్స్ ఉన్న పవర్‌ఫుల్ క్యారెక్టర్ అని ఇండస్ట్రీ వర్గాల సమాచారం. తనతో పాటు మృణాల్ ఠాకూర్ కూడా ఓ కీలక పాత్రలో నటిస్తోందని ప్రచారం జరుగుతున్నా.. పలు ఇండికేషన్‌లు కనిపిస్తున్నా తాను మాత్రం ఇందులో నటించడం లేదని చెబుతూ వస్తోంది. సాయి అభ్యాంకర్ సంగీతం అందిస్తున్నా ఈ మూవీకి జి.కె.విష్ణు సినిమాటోగ్రఫీని, రూబెన్ ఎడిటింగ్‌ని అందిస్తున్నారు.

# మలయాళ హీరోతో ఎన్టీఆర్ సై అంటే సై!



బాలీవుడ్ స్టార్ హృతిక్ రోషన్‌తో కలిసి చేసిన స్పై యాక్షన్ థ్రిల్లర్ 'వార్ 2' ఆశించిన ఫలితాన్ని అందించకపోవడం, అందులో నెగెటివ్ షేడ్స్ ఉన్న క్యారెక్టర్ కావడం, దాన్ని అభిమానుల్ని జీర్ణించుకోలేకపోవడంతో తీవ్ర నిరాశకు గురైన ఎన్టీఆర్ ఈసారి పాన్ ఇండియాకు మించిన భారీ బ్లాక్ బస్టర్‌తో ప్రేక్షకుల ముందుకు రావాలని ప్లాన్ చేసుకుంటున్నాడు. ఇందులో భాగంగానే ప్రస్తుతం ప్రశాంత్ నీల్ డైరెక్షన్‌లో ఓ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో నటిస్తున్న విషయం తెలిసిందే. కేజీఎఫ్, సలార్‌ల తరువాత ప్రశాంత్ నీల్ – ఎన్టీఆర్‌ల తొలి కలయికలో వస్తున్న సినిమా కావడంతో దీనిపై సహజంగానే అంచనాలు తారా స్థాయికి చేరుకున్నాయి. బాలీవుడ్ సీనియర్ స్టార్ అనిల్ కపూర్ కీలక పాత్రలో నటిస్తుండగా మలయాళ నటుడు, హీరో టొవినో థామస్ మరో ముఖ్య పాత్రలో కనిపించనున్నాడు. ఇటీవలే వీరిద్దకి సంబంధించి అధికారిక ప్రకటనని విడుదల చేసిన టీమ్ సినిమాపై అంచనాల్ని పెంచేశారు. ఇక ఇందులో కన్నడ సోయడం రుక్మిణీ వాసంత్ హీరోయిన్‌గా నటిస్తోంది. 'డ్రాగన్' పేరుతో రూపొందుతున్న ఈ మూవీ షూటింగ్‌ని కీలక యాక్షన్ ఘట్టాలతో ప్రారంభించిన విషయం తెలిసిందే. తాజా షెడ్యూల్‌ని జోర్డాన్‌లో చేయబోతున్నారు. ఇందులో మలయాళ యంగ్ హీరో టొవినో థామస్, ఎన్టీఆర్ పాల్గొనగా హై ఓల్టేజ్‌యాక్షన్ సీన్స్‌ని దర్శకుడు ప్రశాంత్ నీల్ తెరకెక్కించడానికి ప్లాన్ చేస్తున్నట్టుగా తెలుస్తోంది. ఇక్కడ షూట్ చేసే హై ఓల్టేజ్ యాక్షన్ ఘట్టాలు సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని ఇండస్ట్రీ వర్గాల కథనం. మేకర్స్ ఇక్కడే మూడు విభిన్నమైన భారీ హై ఓల్టేజ్ యాక్షన్ ఘట్టాలని చిత్రీకరించాలని ప్లాన్ చేస్తున్నారట. ఎన్టీఆర్‌తో పాటు టొవినో థామస్ పాల్గొనే ఈ భారీ యాక్షన్ షెడ్యూల్ ఫిబ్రవరి 8 నుంచి జోర్డాన్‌లో ప్రారంభం కానుందని తెలిసింది. ఇప్పటికే టీమ్ అంతా జోర్డాన్ చేరుకుంది. హీరో ఎన్టీఆర్, టొవినో థామస్ కూడా ఇటీవలే జోర్డాన్ వెళ్లారు. మిన్నాల్ మురళీ, ఫోరెన్సిక్, 2018, నర్వెట్ట, లోక చాప్టర్ 1 వంటి సినిమాలతో తెలుగు ప్రేక్షకుల్ని సైతం అకట్టుకున్న టొవినో ..ఎన్టీఆర్ 'డ్రాగన్'తో తెలుగు ప్రేక్షకులకు మరింత చేరువ కావడం ఖాయంగా కనిపిస్తోంది.

# ఐకాన్ స్టార్ సరికొత్త ట్రెండ్ క్రియేట్ చేస్తున్నాడా?



'పుష్ప 2' మూవీతో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ క్రేజ్ ఊహించని స్థాయికి చేరింది. ఈ మూవీతో బాక్సాఫీస్ వద్ద రికార్డు స్థాయి వసూళ్లని రాబట్టిన బన్నీ దీంతో ఇండియన్ సినిమాల్లో వన్ ఆఫ్ ది క్రేజీ స్టార్లలో ఒకడిగా నిలిచి అందరి దృష్టిని ఆకర్షించాడు. ఈ మూవీతో బన్నీ సరికొత్త ట్రెండ్‌కు శ్రీకారం చుట్టాడు. అప్పటి వరకు పారితోషికం తీసుకుంటూ వచ్చిన అల్లు అర్జున్ ఈ మూవీ నుంచి లాభాల్లో వాటా అనే సరికొత్త ట్రెండ్‌కు శ్రీకారం చుట్టాడు. ఇది ఇప్పుడు ఇండియన్ సినీ ఇండస్ట్రీలో సరికొత్త ఒరవడికి నాంది పలుకున్నట్టుగా తెలుస్తోంది. 'పుష్ప 2' థియేట్రికల్ బిజినెస్ అంచనా దాదాపు రూ.1000 కోట్లు. అందులో బన్నీ తన పారితోషికం కింద 27 శాతం తీసుకున్నట్టుగా ఇన్ సైడ్ టాక్. అంతే ఈ ఒప్పందం కారణంగా పర్సెంటేజ్ విధానంలో బన్నీకి దక్కిన మొత్తం అక్షరాలా రూ.270 కోట్లు అన్నమాట. ఈ భారీ మొత్తంలో పారితోషికం దక్కించుకున్న ఇండియన్ యాక్టర్లలో బన్నీ మొదటి వాడిగా నిలవడం గమనార్హం. ప్రస్తుతం ఇది ఇండియన్ సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. బన్నీ మొదలు పెట్టిన ఈ కొత్త ట్రెండ్ ఇండియన్ సినిమాల్లో హాట్ టాపిక్‌గా మారింది. బన్నీ మొదలు పెట్టిన విధానం భారీ స్థాయి ఓపెనింగ్‌లు, రికార్డు స్థాయి ప్రీరిలీజ్ బిజినెస్, గ్లోబల్ ఆడియన్స్ దృష్టిని ఆకట్టుకుని సినిమాకు భారీ వసూళ్లని రాబట్టగల హీరోలకు మాత్రమే ఇది సాధ్యమవుతుందని, వారి స్టార్‌డమ్‌కున్న సత్తాని తెలియజేస్తుందని విశ్లేషకులు చెబుతున్నారు. అంతే కాకుండా ఈ కొత్త విధానం వల్ల భారీ చిత్రాలు నిర్మించే ప్రొడ్యూసర్స్‌కు ఆర్థికపరమైన ఒత్తిడి పెద్దగా ఉండదని, అదే సమయంలో హీరోలకు సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అయితే అధిక మొత్తంలో లాభాల్ని దక్కించుకునే వీలుంటుందని చెబుతున్నారు. ఇదిలా ఉంటే అల్లు అర్జున్ కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీతో చేస్తున్నా భారీ పాన్ వరల్డ్ మూవీకి కూడా ఇదే ట్రెండ్‌ని ఫాలో అవుతున్నాడని, ఈ సినిమాకు కూడా పారితోషికం కాకుండా లాభాల్లో వాటాని తీసుకుంటున్నాడని, ఇందులో భాగంగా 27 నుంచి 30 శాతం మధ్య డిమాండ్ చేస్తున్నట్టుగా వార్తలు వినిపిస్తున్నాయి. ఇదే నిజమైతే బన్నీ ఫార్ములాని ఇకపై ప్రతీ హీరో ఫాలో అవ్వడం ఖాయం అనే టాక్ టాలీవుడ్ వర్గాల్లో జోరుగా వినిపిస్తోంది. ఈ పద్దతి ద్వారా భారీ సినిమాల కారణంగా హీరోలు అత్యధిక శాతం లాభాల్ని ఆర్జించే అవకాశం ఉంది.

ఇదే ఫార్ములా ఇండస్ట్రీ అంతటా పాకితే పారితోషికాలు పక్కన పెట్టి ప్రతి ఒక్క హీరో సినిమా లాభాల్లో వాటాలు అడగడం మొదలు పెట్టే అవకాశం ఉందని, ఇది ఇండస్ట్రీని సమూలంగా మారుస్తుందని ట్రేడ్ వర్గాలు అంటున్నాయి. అయితే ఇది కేవలం సక్సెస్ రేట్‌ని బట్టి మాత్రమే సక్సెస్ అవుతుందని, భారీ మార్కెట్‌ని క్రియేట్ చేయడమే కాకుండా అదే స్థాయిలో సినిమాల బిజినెస్‌ని, ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల్ని ఆకర్షించగలిగే హీరోల సామర్థ్యం, సమర్థతపై ఆధారపడి వుంటుందని విశ్లేషకులు చెబుతున్నారు.

# అనుదీప్ కామెడీ అంటే ఇదే.. విశ్వక్ సేన్‌తో ఫుల్ ఫన్ లోడింగ్




అర్థంపర్థం లేనట్టుగా అనిపించే ఫంకీ డైలాగ్స్‌తోనే కడుపుబ్బ నవ్వించగల ప్రత్యేకమైన సత్తా ఉన్న దర్శకుడు.. అనుదీప్. జాతి రత్నాలు సినిమాలో ఆయన అదే తరహా వన్‌లైనర్లతో ప్రేక్షకులను విపరీతంగా ఎంటర్‌టైన్ చేశాడు. సినిమా మాత్రమే కాదు, సాధారణ ఇంటర్వ్యూల్లో కూడా అనుదీప్ చెప్పే మాటల్లో అదే సహజమైన హ్యూమర్ కనిపిస్తుంది. ఇప్పుడు అదే స్టైల్‌ను మరోసారి ఫంకీ చిత్రంతో చూపించబోతున్నాడు. ఈరోజు విడుదలైన ఫంకీ సినిమా ట్రైలర్ చూసిన వెంటనే ప్రేక్షకులకు ఒక విషయం స్పష్టంగా అర్థమవుతుంది. ఇది పూర్తిగా అనుదీప్ స్టైల్ కామెడీ సినిమా. ట్రైలర్ మొదటి సీన్ నుంచే నవ్వులు పూయించే డైలాగ్స్‌తో స్టార్ట్ అవుతుంది. "మీ అమ్మకి ఆపరేషన్ చేయాలి" అని డాక్టర్ చెప్పగానే, "నాకు ఆపరేషన్ చేయడం రాదండి" అని అక్కడి వ్యక్తి చెప్పే సీన్ ట్రైలర్‌కు పెద్ద హైలైట్‌గా నిలిచింది. ఈ ఒక్క డైలాగ్‌తోనే దర్శకుడు అనుదీప్ కెవి మార్క్ హ్యూమర్ ఈ సినిమా మొత్తం ఉంటుందని చెప్పకనే చెప్పింది. ఈ సినిమాలో విశ్వక్‌సేన్ ఒక సినిమా డైరెక్టర్ పాత్రలో కనిపించబోతున్నాడు. కోమలి అనే పాత్రలో ఆయన నటన ట్రైలర్‌లోనే ఆసక్తిని పెంచింది. సినిమా తీయాలనే ఆశతో ఉన్న కోమలి.. కయాదు లోహర్ నిర్మాణంలో ఒక సినిమాని ప్రారంభిస్తారు. ఆ సమయంలో ఎదురయ్యే వింత సంఘటనలు, అపార్థాలు, సరదా సన్నివేశాలే ఈ సినిమాకు ప్రధాన బలంగా కనిపిస్తున్నాయి. కథ కంటే కూడా డైలాగ్స్..సిట్యుయేషన్ కామెడీ మీదే సినిమా నడుస్తుందని ట్రైలర్ స్పష్టంగా చూపించింది. ట్రైలర్ మొత్తం ఫంకీ డైలాగ్స్‌తో నిండిపోయింది. 2000 రూపాయల్లో 5000 రూపాయల చీర చూపించండి.. అలాగే టెన్త్ క్లాస్‌లో నువ్వు ఫస్ట్ క్లాస్ ఆ.. అంతే.. కాదు టెన్త్ క్లాస్ అంటూ సాగే డైలాగులు. అనుదీప్ స్టైల్‌ను గుర్తు చేస్తున్నాయి. ఇవన్నీ చూసినప్పుడు జాతి రత్నాలు సినిమా ఫీల్ మళ్లీ గుర్తుకు వస్తుంది. హీరోయిన్‌గా డ్రాగన్ ఫేమ్ కయాదు లోహర్ నటిస్తోంది.

ఆమె పాత్ర కూడా కామెడీకి మంచి సపోర్ట్ ఇస్తుం దని ట్రైలర్ చెబుతోంది. ఈ చిత్రానికి సంగీతం అందించిన భీమ్స్ సిసిరోలియో బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ట్రైలర్‌కు అదనపు ఎనర్జీ ఇచ్చింది. ఈ సినిమాను సితార ఎంటర్‌టైన్‌మెంట్స్.. ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై నాగ వంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ట్రైలర్ లాంచ్ ఈవెంట్ హైదరాబాద్‌లోని శ్రీ రాములు థియేటర్‌లో జరిగింది. ఫిబ్రవరి 13న థియేటర్లలోకి రానున్న ఫంకీ, నవ్వులు పూయించే పూర్తి కామెడీ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకులను ఆకట్టుకునేలా కనిపిస్తోంది.

# పెదపళ్ళ గ్రామ తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశం



**ఆలమూరు, (రాజధాని వార్తలు):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పెదపళ్ళలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఆలమూరు మండల తెదేపా ప్రధాన కార్యదర్శి సలాది నాగేశ్వరరావు, ఆలమూరు సొసైటీ చైర్మన్ వంటిపల్లి సతీష్, పెదపళ్ళ సొసైటీ చైర్మన్ జాస్తి భాస్కర్ రావు, తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు నామాల వెంకటేష్, తెలుగు యువత అధ్యక్షులు కిషోర్ తదితర ముఖ్య నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. అందరూ సమన్వయంతో కలిసి పనిచేసి గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను గుర్తించాలని సూచించారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వివరాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుని వెళ్లాలని అన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. గ్రామానికి చెందిన తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# పి.గన్నవరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ



**పి.గన్నవరం, (రాజధాని వార్తలు):** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, పి.గన్నవరం మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పి.గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ పాల్గొని 36 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.19,26,434/- విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "పవన్ అన్న ఆరోగ్య భరోసా" కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. ఈ పథకం ద్వారా ప్రజలకు అవసరమైన అన్ని రకాల వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించడంతో పాటు ఉచితంగా మందులు అందజేస్తామని, అవసరమైతే ఎలాంటి ఆపరేషన్లైన ఉచితంగా చేయిస్తామని చెప్పారు. అలాగే ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ నాయకత్వం, విధానాలు నచ్చి మెచ్చి తాను ఈ పార్టీలో చేరానని, భవిష్యత్తులో పవన్ కళ్యాణ్ అనుకూలంగా పనిచేస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్‌పై ఎవరు విమర్శలు చేసినా వాటికి సరైన సమాధానం ఇవ్వాలని కార్యకర్తలకు సూచించారు. తిరుపతిలోని వెంకటేశ్వర స్వామి వారి ప్రసాదం లడ్డూల విషయంలో కల్తీ నెయ్యి వాడినట్లు వచ్చిన ఆరోపణలపై సిట్ దర్యాప్తు జరిగిందని, అందులో నెయ్యిలో ఎలాంటి కల్తీ జరగలేదని, అసలు నెయ్యే వాడలేదని స్పష్టమైనట్లు తెలిపారు. ఈ విషయాన్ని వక్రీకరిస్తూ వైసీపీ నాయకులు సిట్ క్లీన్ చిట్ ఇచ్చిందని చెబుతున్నారని విమర్శించారు. త్వరలోనే నిజాలు బయటకు వచ్చి, తప్పు చేసిన వైసీపీ నాయకులు జైలుకు వెళ్లే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి చెందిన నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎంపిజి ఈశ్వరరావు పుట్టినరోజు సందర్భంగా పేదలకు చీరలు పంపిణీ, అన్నదానం





**విజయనగరం, (రాజధాని వార్తలు):** విజయనగరం పట్టణంలో గుంటూరు వారి వీధి నందు బృందావనం అపార్ట్మెంట్స్‌లో జిల్లా శిష్ట కరణం సంఘం అధ్యక్షులు ఎం పి జి ఈశ్వరరావు పుట్టిన రోజు సందర్భంగా పేదలకు చీరలు పంపిణీ చేశారు మరియు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సుధారాణి మెమోరియల్ ట్రస్ట్ ట్రెజరర్ శ్రీమతి శిరీష, మరియు శిష్ట కరణం సంఘం ఉపాధ్యక్షులు మధుసూధన రావు మరియు బృందావనం అపార్ట్మెంట్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# విశాఖ నగరాభివృద్ధి ప్రాధాన్యతే లక్ష్యం : నగర మేయర్ పీలా శ్రీనివాసరావు



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** విశాఖ నగర అభివృద్ధి ప్రాధాన్యతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన పెందుర్తి జోన్ 97వ వార్డు పరిధిలోని పులగవానిపాలెం, నరవవానిపాలెం, కుమ్మరి కాలనీ, శ్రమశక్తి నగర్, చిన్నముసిడి వాడ శాంతినగర్, లక్ష్మీ నగర్, సిద్ధార్థ నగర్ తదితర ప్రాంతాలలో జీవీఎంసీ నిధులతో సుమారు రూ.585.20 లక్షల వ్యయంతో బీటీ రోడ్లు, కమ్యూనిటీ హాల్స్, సీసీ రోడ్లు నిర్మాణానికి పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు, వార్డు కార్పొరేటర్ సేనాపతి వసంత శంకర్రావు లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ప్రజలకు మౌలిక సదుపాయాలు, సంక్షేమం, నగర అభివృద్ధితో పాటు ఆరోగ్యం, ఆహ్లాదం అవసరమని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అనునిత్యం కృషి చేస్తుందని తెలిపారు. పెందుర్తి నియోజకవర్గం పరిధిలో 97వ వార్డులో ప్రజలకు అవసరమయ్యే మౌలిక వసతులు కల్పించేందుకు పులగవానిపాలెం, నరవానిపాలెం, చిన్నముసిడివాడ తదితర ప్రాంతాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. నాణ్యతతో పనులు త్వరితగతిన చేపట్టి నిర్ణీత సమయానికే పూర్తి చేయాలని అధికారులను సంబంధిత కాంట్రాక్టర్లను ఆదేశించారు. అనంతరం పెందుర్తి శాసనసభ్యులు మాట్లాడుతూ విశాఖ నగర అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని, పెందుర్తి నియోజకవర్గం లోని అన్ని వార్డులను సమదృష్టితో నిధులు కేటాయించి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అందించడంలో కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. పెందుర్తి పరిధిలోని 97 వార్డులో సుమారు 5.85 కోట్ల రూపాయల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పెందుర్తి జోనల్ కమిషనర్ హెచ్. శంకర్రావు, జీవీఎంసీ కార్యనిర్వాహక ఇంజనీరు దిలీప్ లతోపాటు వేగి దివాకర్, వేగి పరమేశ్వరరావు, కిల్లి రమేష్, సేనాపతి శేఖర్, అయిత సింహాచలం, దాట్ల మధు జీవీఎంసీ ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ ఆశయానికి అనుకూలంగా పనిచేస్తాం

## ఘనంగా బషీర్ బేబీ దర్గా పునర్నిర్మాణ ప్రారంభోత్సవం - సుమారు పది లక్షల సొంత నిధులతో పునర్ నిర్మాణం చేపట్టిన డాక్టర్ జ్యోతుల శ్రీనివాస్





**యు.కొత్తపల్లి, (రాజధాని వార్తలు):** పొన్నడ గ్రామంలో ఉన్న బషీర్ బేబీ దర్గాను శుక్రవారం ఉదయం జనసేన జిల్లా నాయకులు పునర్ నిర్మాణం అనంతరం ప్రారంభించారు. జనసేన సీనియర్ నాయకులు సురక్ష మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ జ్యోతుల శ్రీనివాస్ తన సొంత నిధులతో పది లక్షల రూపాయలతో పొన్నడలో ఉన్న దర్గాను పునర్నిర్మానం చేపట్టారు. ఈ సందర్భంగా జ్యోతుల శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో మా నాయకుడు పవన్ కళ్యాణ్ పర్యటించిన సమయంలో దర్గా పూర్తిగా శిధిలావస్థకు చేరిందని ఆయన ఆశయం మేరకు దర్గాను తను పునః నిర్మాణం చేపట్టానని ఆయన అన్నారు. మన డిప్యూటీ సీఎం మన ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ పేరున ఈ కార్యక్రమం చేశానని ఆయన తెలిపారు. దర్గా ప్రారంభోత్సవంలో జనసేన జిల్లా అధ్యక్షులు తుమ్మల బాబులు, కాకినాడ రూరల్



ఎమ్మెల్యే పంతం నానాజీ, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు, పై మాన్ కమిటీ కిషోర్, యు కొత్తపల్లి మండలం జనసేన పార్టీ అధ్యక్షులు రావు అక్షయ్‌లో పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనసేన, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# పవన్ అన్న నేత్ర రక్ష ద్వారా ఉచిత కళ్ళజోళ్ళు పంపిణీ

**పి.గన్నవరం, (రాజధాని వార్తలు):** పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారా యణ సరికొత్త పథకానికి శ్రీకారం చుట్టారు. పవనన్న నేత్ర రక్ష పేరుతో బృహత్తర సేవా యజ్ఞానికి శ్రీకారం చుట్టారు. నియో జకవర్గ ప్రజల కళ్లలో ఆనందాన్ని, వెలుగును చూడాలనే తపనతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ఎమ్మెల్యే కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేశారు. జనసేనాని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాల స్ఫూర్తితో, నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి చేస్తున్నట్లు. ఇప్పటికే విజయవంతంగా కొనసాగు తున్న "పవన్ అన్న ఆరోగ్య భరోసా" కార్యక్రమంలో భాగంగా, తన సొంత ఖర్చులతో ఇప్పుడు సరికొత్తగా "పవన్ అన్న నేత్ర రక్ష" పథకాన్ని అనుసంధానం చేసినట్లు వెల్లడించారు.

# నిబంధనలు కచ్చితంగా పాటించండి

## - సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం
## - మద్యం వ్యాపారులకు కలెక్టర్ భరోసా






**కాకినాడ, (రాజధాని వార్తలు):** "మద్యం విక్రయాల్లో పారదర్శకత పాటించాల్సిందేనని, ఎమ్మార్పీ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ లైసెన్స్‌దారులను హెచ్చరించారు. అయితే, నూతన మద్యం పాలసీలో ఆశించిన కమిషన్ రాక ఆర్థికంగా కుంగిపోతున్నామన్న వ్యాపారుల ఆవేదనపై ఆయన సానుకూలంగా స్పందించారు. తొలుత 20 శాతంగా భావించిన కమిషన్ 9 శాతానికి పడిపోవడం, ప్రస్తుతం 14 శాతానికి పెరిగినా నిర్వహణ భారంగా మారిందన్న వారి గోడును కలెక్టర్ ఆలకించారు. ఈ సమస్యను స్వయంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి, కమిషన్ శాతం పెంచేలా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. అటు నిబంధనల అమలులో కచ్చితత్వం, ఇటు వ్యాపారుల సంక్షేమంపై కలెక్టర్ చూపిన చొరవతో జిల్లాలోని 170 మంది లైసెన్స్ హోల్డర్లలో కొత్త ఆశలు చిగురించాయి. పారదర్శక పాలనలో భాగంగా అక్రమాలకు తావులేకుండా దుకాణాలు నిర్వహించాలని ఈ సందర్భంగా ఆయన దిశానిర్దేశం చేశారు."

ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో

జిల్లాలో మద్యం విక్రయాలు పారదర్శకంగా సాగాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయించవద్దని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ స్పష్టం చేశారు. అదే సమయంలో, లైసెన్స్ హోల్డర్లు ఎదుర్కొంటున్న కమిషన్ సమస్యలను సానుభూతితో పరిశీలించి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ఆయన హామీ ఇచ్చారు.

కలెక్టరేట్‌లో కీలక సమావేశం

శుక్రవారం కాకినాడ కలెక్టరేట్ 'విధాన గౌతమి' సమావేశ మందిరంలో ఎక్సైజ్ అధికారులు, మద్యం దుకాణదారులు, లైసెన్స్ హోల్డర్లతో కలెక్టర్ షణ్మోహన్, ఎస్పీ జి. బిందు మాధవ్ కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఉన్న 170 మద్యం దుకాణాల నిర్వహణపై సుదీర్ఘంగా చర్చించారు.

లైసెన్స్ హోల్డర్ల ఆవేదన.. కలెక్టర్ సానుకూల స్పందన. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రవేశపెట్టిన నూతన మద్యం పాలసీపై వ్యాపారులు తొలుత ఎంతో నమ్మకంతో లాటరీలో పాల్గొన్నారు. 20 శాతం కమిషన్ లభిస్తుందన్న ఆశతో కోట్లాది రూపాయలు వెచ్చించి లైసెన్సులు పొందారు. అయితే, దుకాణాలు ప్రారంభమయ్యాక అది కాస్తా 9 శాతానికి పడిపోవడంతో వ్యాపారులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురయ్యారు. ఇటీవలే ప్రభుత్వం దీనిని 14 శాతానికి పెంచినప్పటికీ, పెరిగిన నిర్వహణ ఖర్చుల దృష్ట్యా తమ బతుకులు భారంగా మారాయని లైసెన్స్ హోల్డర్లు కలెక్టర్ వద్ద గగ్గోలు పెట్టారు. వ్యాపారుల బాధలను అర్థం చేసుకున్న కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ.. "మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి, ముఖ్యంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్తాను. కమిషన్ శాతం పెరిగేలా నా వంతు ప్రయత్నం చేస్తాను" అని భరోసా ఇచ్చారు. ఈ హామీతో జిల్లాలోని 170 మంది లైసెన్స్ హోల్డర్లలో కొత్త ఆశలు చిగురించాయి. నిబంధనల విషయంలో కఠినం సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూనే, చట్ట ఉల్లంఘనలను సహించేది లేదని కలెక్టర్ హెచ్చరించారు.

ఎమ్మార్పీ ఖచ్చితం: ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే మద్యం విక్రయించాలి. చట్ట వ్యతిరేక పనులు వద్దు: నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు. పారదర్శకత: ఎక్సైజ్ అధికారులు ముమ్మర తనిఖీలు నిర్వహించి అక్రమాలను అరికట్టాలి. జిల్లా ఎస్పీ బిందు మాధవ్ మాట్లాడుతూ.. మద్యం విక్రయాల్లో ప్రభుత్వం నిర్దేశించిన ధరలే ప్రామాణికమని, పోలీస్ మరియు ఎక్సైజ్ శాఖలు సంయుక్తంగా నిఘా ఉంచుతాయని తెలిపారు. ఈ సమావేశంలో ఏఎస్పీ మానిష్ పాటిల్ దేవరాజ్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎం.కృష్ణకుమారి, కాకినాడ నార్త్ ఎక్సైజ్ సీఐ రామ్మోహన్, సౌత్ సిఐ నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call
## 9440662699, rajadhanivartalu.com

### EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- , అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

### HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యం.ఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

### MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

### REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

### NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానసందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999

### RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

### COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎవ్రోనిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోప్స్ మాస్కు 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# రెవెన్యూ సమస్యల పరిష్కారంలో గజపతినగరం నెంబర్ వన్

## - అధికారులను అభినందించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్





**గజపతినగరం, (రాజధాని వార్తలు):** జిల్లాలో భూ సమస్యలు అత్యధికంగా ఉన్నాయని, అందుకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రధాన కారణమని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆరోపించారు. మండలంలోని పిడిశీల గ్రామంలో శుక్రవారం పట్టాదారు పాస్ పుస్తకాలను ఆయన రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ, తప్పులు తడకలుగా ఉన్న పట్టాదారు పాస్ పుస్తకాలు అన్నిటిని సరి చేయడమే కాకుండా వాటిపై ముద్రించిన జగన్మోహన్ రెడ్డిని ఫోటోని తొలగించి రాజముద్రలతో కూడిన పాసు పుస్తకాలు 201 మంది రైతులకు అందజేశారు. మిగిలిన 268 పుస్తకాలను మార్చి నెలలో అందజేయడం జరుగుతుందని తెలిపారు. తాము అధికారంలోనికి వచ్చిన పిదప అధికారుల సహకారంతో సమస్యలు పరిష్కరించి జిల్లాలో గజపతినగరాన్ని ప్రథమ స్థానంలో నిలిపామని అన్నారు. అందుకు తాసిల్దార్ రత్నకుమార్ సహకారమే ప్రధాన కారణమని కొనియాడారు. అప్పులు కుప్పలుగా తమకు అప్పగించిన రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు పరుగులు తీయిస్తున్నామని అన్నారు.

ఈ సభలో పాల్గొన్న ఆర్డీవో రామ్మోహన్ రావు, మండల పార్టీ అధ్యక్షురాలు గంట్యాడ శ్రీదేవి, మాజీ జెడ్పిటిసి మక్కువ శ్రీధర్, మార్కెట్ కమిటీ చైర్మన్ పి వి గోపాలరాజు, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు ది. దేవుడు తదితరులంతా ప్రసంగించారు. అనంతరం రామన్నపేట, భూదేవిపేట, ముచ్చర్ల, వేమలి, పాత బగ్గం గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంత్రి కొండపల్లి పంపిణీ చేశారు.

# బషీర్ బేబీ అమ్మవారికి గంధం నూరుతున్న భక్తుడు బషీర్



**యు.కొత్తపల్లి, (రాజధాని వార్తలు):** శుక్రవారం ప్రారంభమైన బషీర్ బేబీ అమ్మవారి ఉత్సవాలు మూడు రోజులపాటు కన్నుల వైకుంఠంగా జరుగుతాయి పోన్నడ గ్రామంలో వచ్చిన భక్తుల కోసం కమిటీ వారి ఆదేశాల మేరకు అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చే వాళ్లకు గంధం బొట్టుగా వాడతారు. ఆ గంధాన్ని అక్కడ వాళ్ళందరూ నూరుతారు. వాళ్లతో పాటు బషీర్ అనే భక్తుడు కూడా గ్రంధాన్ని నూరుతున్నాడు.

# రహదారి భద్రత చర్యలు చేపట్టి ప్రమాద మరణాలను నియంత్రించాలి



**అమలాపురం, (రాజధాని వార్తలు):** రహదారి భద్రత చర్యలు చేపట్టడంతోపాటు ప్రమా దాల నివారణ పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడం, హెల్మెట్ ధరించడం, వేగ నియంత్రణ వంటి చర్యలు చేపడుతూ ప్రమాద మరణాల సంఖ్యను గణనీ యంగా తగ్గించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులను ఆదేశించారు. జిల్లా రహదారి భద్రత కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన గురువారం జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులతో నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణ, బ్లాక్ స్పాట్స్ సరిదిద్దే చర్యలు, రహదారి భద్రతా ప్రమాణాల అమలు వంటి కీలక అంశాలను గత సమావేశపు మినిట్స్‌పై తీసుకున్న నిర్ణయాల పురో గతిని సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భట్నవిల్లి తదితర జంక్షన్‌లను భద్రతాపరంగా అభివృద్ధి చేస్తూ ప్రమాదాల నివారణకు కట్టుదిట్ట మైన చర్యలు బలోపేతం చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలకు కారణమైన అనధికారిక దుకాణాలు, హాట్‌స్పాట్‌లు గుర్తిస్తూ వాటి మూలంగా ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలను పకడ్బందీగా చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా అధికారులు బ్లాక్ స్పాట్స్‌లో చేపట్టిన చర్యలు, మిగిలిన పనులపై అధికారులు వివరాలు అందజేశారు.ప్రమాదాలు నివారణలో రవాణా, పోలీసు, ఆర్ ఆండ్‌బి, ఆరోగ్య శాఖలు జిల్లాలో రహదారి భద్రతను మెరుగు పరచడంలో అత్యంత కీలక పాత్ర పోషించాలని ఆయన స్పష్టం చేశారు. రహదారి భద్రత మనందరి బాధ్యతని రోడ్డు భద్రతా నియమాలు ప్రతి ఒక్కరూ పాటిస్తూ తమ తమ గమ్యస్థానాలను సురక్షితంగా చేరుకోవాలన్నదే ప్రభుత్వ ఆశయమన్నారు. రోడ్లు రహదారులపై ప్రయాణించే ప్రజల ప్రాణాలను కాపాడేందుకు కలిసికట్టుగా పనిచేయాలన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించేందుకు తీసుకో వలసిన చర్యలను అవగాహన సదస్సుల ద్వారా విశదీకరించాలన్నారు. తరచుగా ప్రమాదాలు సంభవించే బ్లాక్ స్పాట్స్ గుర్తించి తక్షణ సవరణ నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ప్రమాదాలు నివారణకై అన్ని రహదారులపై స్పష్టమైన రోడ్డు గుర్తులు, సైన్ బోర్డులు, రిఫ్లెక్టర్ రేడియం స్టిక్కర్‌లను ఏర్పాటు చేయాలన్నారు. స్పీడ్ బ్రేకర్లు ఐఆర్‌సి ప్రమాణాల ప్రకారం మాత్రమే ఏర్పాటు చేయాలన్నారు. రాత్రివేళ ప్రమాదాలు తగ్గించేందుకు వీధి దీపాలు ఏర్పాటు చేసి లైటింగ్‌ను పెంచాలన్నారు. అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడంపై కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు జరిమానాలను విధిస్తూ ప్రమాదాలను కట్టడి చేయాలన్నారు. హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించే విధంగా చర్యలు డ్రంక్ అండ్ డ్రైవ్ నివారణ చర్యలను బలోపేతం చేయాలన్నారు. సీసీటీవీ స్పీడ్ గన్స్ ద్వారా డిజిటల్ పర్యవేక్షణ వ్యవస్థను అమలు పరచాలన్నారు. స్కూల్ జోన్లు, హాస్పిటల్ జోన్లలో ప్రత్యేక ట్రాఫిక్ నియంత్రణ చర్యలను చేపట్టాలన్నారు. ఆకస్మికశీగా ప్రమాదం జరిగిన వెంటనే గోల్డెన్ అవర్‌లో వైద్య సహాయం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. రహదారులు వెంబడి ఉన్న సమీప ఆసుపత్రుల్లో ట్రామాకేర్ సదుపాయాలు అందుబాటులో ఉంచాలన్నారు. పాఠశాలలు, కాలేజీల్లో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ రహదారి భద్రతా చర్యలను పటిష్టం చేయాలన్నారు. వాహనాలకు ఫిట్‌నెస్ సర్టిఫి కెట్‌లు క్రమం తప్పకుండా తనిఖీ చేపట్టాలన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ జారీ ప్రక్రియలో నైపుణ్య పరీక్షలు కఠినతరం చేయాలన్నారు. హెవీ వాహనాలపై లోడ్ పరిమితులను నియమావళి ప్రకారం తనిఖీ చేయా లన్నారు. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై ఎప్పటికప్పుడు పరిశీలన చేయాలన్నారు.జరిగిన ప్రమాదాలను విశ్లేషించడం తోపాటు రోడ్లపై జంగిల్ క్లియరెన్స్ చర్యలు చేపట్టాలని మామిడికుదురు జంక్షన్ అభివృద్ధి, అన్నంపల్లి వద్ద ఎలక్ట్రికల్ స్తంభం మార్పు, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వద్ద ప్రమాదాల నివారణ చర్యలను చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, డిఆర్ఓ కొత్త మాధవి, ఆర్ అండ్ బి ఎస్ ఈ బి రాము, ఆర్టీవో డి శ్రీనివాసరావు, డిఎం హెచ్వో దుర్గారావు దొర, జాతీయ రహదారుల ఈ ఈ శ్రీనివాసరావు, ఏఈ వెంకట రమణ, డి.ఎస్.పి టిఆర్ఎస్కే ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ వి నిర్మల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan